# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

గురువారం 09 జులై, 2026 పేజీలు : 08




## పేదలకు వరం కల్యాణలక్ష్మి పథకం

### పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

**ప్రజాపక్షం/రాయపర్తి :** కళ్యాణలక్ష్మి పథకం పేద ప్రజలకు వరం లాంటిదని పాలకుర్తి ఎంఎల్‌ఏ మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదిక ఆవరణలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 19 మంది లబ్దిదారులకు రూ.19,02,204 విలువైన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక చేయూత అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. తహసీల్దారు శ్రీనివాస్, ఎంపిడిఓ శ్రీనివాసులు, ఏఎంసి వైస్ చైర్మన్ కృష్ణవేణి, స్థానిక సర్పంచ్ గారె సలేంద్ర బిక్షపతి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటో సామ్యా నాయక్, మండలాధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి, టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఫిల్టర్ ఇసుక కార్యకలాపాలపై నిరంతర పర్యవేక్షణ

### అక్రమ కార్యకలాపాలకు ఏమాత్రం అవకాశం ఇవ్వొద్దు : కలెక్టర్ ప్రతీక్ జైన్

**ప్రజా-పక్షం/సంగారెడ్డి :** జిల్లాలో చేపడుతున్న పిల్టర్ ఇసుక కార్యకలాపాలు ప్రభుత్వ నిబంధనలు, పర్యావరణ ప్రమాణాలు, భూగర్భ జలాల సంరక్షణకు సంబంధించిన చట్టాలకు అనుగుణంగా మాత్రమే నిర్వహించేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఫిల్టర్ ఇసుక కార్యకలాపాలపై సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఫిల్టర్ ఇసుక కార్యకలాపాలు సంబంధిత అనుమతులు నిబంధనలను ఖచ్చితంగా పాటించేలా ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలని నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వాహనాలను సీజ్ చేయాలని అవసరమైతే కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. సంబంధిత శాఖల అధికారులు సంగారెడ్డి, జహీరాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట

### ఎమ్మెల్యే గండ్ర, కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి, ముఖ్యంగా మహిళల ఆర్థిక స్వావలంబనకు పెద్దపీట వేస్తోందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రం లోని మంజూర్ నగర్ లోని తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయిలో ఇందిరమ్మ మైనారిటీ మహిళ శక్తి పథకం కింద మైనారిటీ మహిళలకు ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మతో కలిసి లబ్ధిదారులకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా మహిళలు స్వయం ఉపాధి సాధించి, ఆర్థికంగా నిలదొక్కుకోవాలనే ఉద్దేశంతోనే ఈ కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. ఇందిరమ్మ మైనారిటీ మహిళ శక్తి పథకం కింద నియోజకవర్గం నుంచి 275 మంది దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి కుట్టు మిషన్స్ అందచేస్తామన్నారు. మైనారిటీ గురుకులం అద్దె భవనంలో ఉండగా పాత జిల్లా కలెక్టర్ కార్యాలయానికి మార్చినట్లు తెలిపారు. 402 మంది మైనార్టీ విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ.. జిల్లాలోని అర్హులైన ప్రతి మైనారిటీ మహిళకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా జిల్లా యంత్రాంగం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. అందిస్తున్న ఈ కుట్టు మిషన్లు మహిళల నైపుణ్యానికి, స్వయం ఉపాధికి ఎంతగానో తోడ్పడతాయని తెలిపారు. లబ్ధిదారులు నైపుణ్యం పెంచుకుని తమ ఆర్థిక ఎదుగుదలకు ఒక సాధనంగా మల్చుకోవాలని పేర్కొన్నారు. అనంతరం వసతి గృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల యోగక్షేమాలను, వసతులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.అనంతరం విద్యార్థులతో కలిసి సాయంత్రం అల్పాహారం స్వీకరించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కాసేపు ఆత్మీయంగా ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డా.కుమారస్వామి, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నాడు ఇంట్లో చోరీ...

## నేడు పత్తి చేనుకు రౌండప్



2

## గుడుంబా జోరు.. నియంత్రణేది?



2



## ఓటరు జాబితాయే ప్రజాస్వామ్యానికి పునాది

**ప్రజాపక్షం/ సంగెం :** ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటరు జాబితాయే పునాది అని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించే దిశగా అధికారులు, బూత్ స్థాయి ఏజెంట్లు సమన్వయంతో పని చేయాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్‌రెడ్డి స్పష్టం చేశారు. సంగెం మండలం కుంటపల్లి గ్రామంలోని పోలింగ్ బూత్ నెంబర్ 216, 217 లలో కొనసాగుతున్న ఓటరు సర్వే ప్రక్రియను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక బూత్ స్థాయి ఏజెంట్లు, పార్టీ నాయకులతో కలిసి ఇంటింటి సర్వే నిర్వహణ తీరును అడిగి తెలుసుకున్నారు. నూతన ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపుల ప్రక్రియల పురోగతిపై ఆరా తీశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఓటరు జాబితా రూపకల్పనలో ఎలాంటి తప్పులకు తావివ్వకుండా, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా ఈ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో కచ్చితంగా ఉండేలా బూత్ స్థాయి ఏజెంట్లు బాధ్యత వహించాలన్నారు.

## రైతు భరోసా నిధుల విడుదల హర్షణీయం

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** రైతు సంక్షేమం పట్ల ప్రజాప్రభుత్వం కట్టుబడి ఉందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కరుణాకర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నిధులను విడుదల చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చిత్రపటాలకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కరుణాకర్ కలిసి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సవాళ్లతో ఉన్నప్పటికీ రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ రైతు భరోసా నిధులను విడుదల చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ రైతు పక్షపాత వైఖరికి నిదర్శనమని అన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కరుణాకర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం మాటలు కాదు చేతలు చూపిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, టౌన్ ప్రెసిడెంట్ ఇస్లావత్ దేవన్, గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు, దండు రమేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు భువన సుందర్, పంథాకాని సమ్మయ్య, వెంకీ యాదవ్, ఒరము సమ్మన్న, మున్సిపల్ చైర్మన్ బుర్ర, వైస్ చైర్మన్ అంబాల శీను, పృధ్వి, కురుమల శీను, టౌన్ ప్రెసిడెంట్ కడారి మాలతి, లక్ష్మి, ఎన్ఎస్‌యుఐ జిల్లా ప్రెసిడెంట్ మట్టేవాడ సురేష్, కిషన్, రామ్ చరణ్, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# గుడుంబా జోరు.. నియంత్రణేది ?

**ప్రజాపక్షం/తాడ్వాయి :** గుడుంబా మహమ్మారి గ్రామాల్లో మళ్లీ కోరలు చాస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో గుడుంబా, నాటుసారా తయారీ, విక్రయాలు మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతున్నాయి. అడ్డుకోవాల్సిన ఎక్సైజ్, పోలీస్ యంత్రాంగాలు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారుల నియంత్రణ కరువవ్వడంతో పల్లెల్లో పేదల బతుకులు బుగ్గిపాలవుతున్నాయి. కొన్ని గ్రామాల్లో కిరాణా షాపుల్లో బెల్ట్ షాపుల్లో ఇండ్లల్లో గుడుంబాను విచ్చలవిడిగా విక్రయిస్తున్నారు. తక్కువ ధరకే లభిస్తుండటంతో కూలీలు, పేదలు దీనికి బానిసలవుతున్నారు. ఈ గుడుంబాను తాగి ఎంతోమంది కాలేయ వ్యాధులు, గుండెజబ్బుల బారిన పడుతున్నారు. ఎంతోమంది పచ్చని సంసారాలు వీధిన పడుతున్నాయి. గ్రామాల్లో గుడుంబా విక్రయాలు యథేచ్ఛగా నడుస్తున్నా నిఘా పెట్టాల్సిన అధికారులు కంటితుడుపు చర్యలతో సరిపెడుతున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

అప్పుడప్పుడు ఒకటి రెండు చోట్ల దాడు లు చేసి, బెల్లం ఊటలను ధ్వంసం చేసి చేతులు దులుపుకుంటున్నారే తప్ప ఈ దందాను పూర్తిగా అరికట్టే చర్యలు తీసుకోవడంలేదనే అనుమానాలు స్థానికుల నుండి వ్యక్తమవుతున్నాయి. మగవాళ్ల సంపాదించిన డబ్బంతా గుడుంబాకే తగలేస్తున్నారని, ఇళ్లల్లో గొడవలు నిత్యకృత్యమయ్యాయి అని గ్రామీణ మహిళలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, గ్రామాల్లో ప్రత్యేక నిఘా పెట్టి గుడుంబా విక్రయాలను పూర్తిగా అరికట్టాలని, పల్లెల్లో శాంతిభద్రతలను కాపాడాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# 4వ మహాసభలను విజయవంతం చేయాలి

### ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి క్యాతారాజు సతీష్
### కెటిపిపి జెన్కోలో కరపత్రం ఆవిష్కరణ



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** ఈ నెల 12న జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగే ఏఐటీయూసీ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి క్యాతారాజు సతీష్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రం లో జరిగే ఏఐటీ యూసీ 4వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఏఐటీయూసీ హెచ్64 కేటీపీపీ రీజియన్ అధ్యక్షులు కోలా శ్యామ్ ఆధ్వర్యంలో స్థానిక జెన్కో ముందు ఆర్టిజన్ కార్మికుల తో కలిసి కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సతీష్ మాట్లాడుతూ, కార్మిక హక్కుల కోసం నిరంతరం రాజీలేని సమరశీల పోరాటాలు చేస్తూ దేశంలో ఏర్పడ్డ మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటీయూసీ అని అన్నారు. నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారులకు కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా మార్పులు చేస్తూ 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లు గా మార్చి కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు. ఈ కొత్త కోడ్ ల వలన కార్మికులకు కనీస వేతనాలు పిఎఫ్ ఈఎస్ఐ అమలకు నోచుకోవడం లేదన్నారు. అసంఘటితరంగా కార్మికులకు సమగ్ర చట్టాలు చేయడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారన్నారు. జిల్లాలో ఉన్న కార్మికులందరూ పెద్ద ఎత్తున 12 న జరిగే మహాసభలను అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ హెచ్ 64 ప్రధాన కార్యదర్శి గోపిరెడ్డి కిరణ్, కోశాధికారి బొమ్మ కంటి పవన్, రీజినల్ కమిటీ నాయకులు పెరక రాజేష్, అల్లం వేణు, ఎండి సమీర్, బాలాజీ, రమేష్, ఎంబటి రవి పాల్గొన్నారు.

# నాడు ఇంట్లో చోరీ... నేడు పత్తి చేనుకు రౌండప్

### వెంకటాపూర్ మండలంలో వరుస ఘటనలు
### రైతుల్లో ఆందోళన

**ప్రజాపక్షం/ములుగు :** వెంకటాపూర్ మండలంలో వరుసగా చోటు చేసుకుంటున్న ఘటనలు ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. ఇటీవల రామంజపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని గుంటూరుపల్లి గ్రామంలో తాళం వేసి ఉన్న ఇంట్లో గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడి సుమారు 12 తులాల బంగారం, వెండి ఆభరణాలను అపహరించారు. తాజాగా నారాయణగిరిపల్లి గ్రామంలో రైతు పొలాన్ని లక్ష్యంగా చేసుకున్న ఘటన వెలుగులోకి వచ్చింది. బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు అలీమియా సాగు చేసిన పత్తి చేనుకు గుర్తు తెలియని వ్యక్తులు రౌండప్ మందు పిచికారీ చేసినట్లు ఆయన ఆరోపించారు. ప్రతి ఏడాది రెండు నుండి మూడు ఎకరాల్లో పత్తి సాగు చేస్తానని, ఈసారి కూడా కూలీల సహాయంతో పంటను పెంచుతున్న సమయంలో రాత్రి వేళ గుర్తు తెలియని వ్యక్తులు రౌండప్ మందు చల్లడంతో పంటకు తీవ్ర నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై వెంకటాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. మండలంలో వరుసగా చోరీలు, పంటలకు నష్టం కలిగించే ఘటనలు జరుగుతుండడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు, సంబంధిత అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# విద్యార్థులు ఆర్థిక అవగాహన పెంచుకోవాలి

### ఎంఈఓ గడ్డి శ్రీనివాస్




**ప్రజాపక్షం/తాడ్వాయి :** విద్యార్థులు చిన్నతనం నుంచే ఆర్థిక అంశాలపై అవగాహన పెంచుకోవాలని లైఫ్ స్కిల్ కోచ్, మోటివేషనల్ స్పీకర్, మండల విద్యాశాఖాధికారి గడ్డి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఏహెచ్ఎస్ గర్ల్స్ తాడ్వా యి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రేవతి ఆధ్వర్యంలో విద్యార్థినులకు ఆర్థిక అక్షరాస్యతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ గడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థులు చాలామంది వ్యవసాయ ఆధారిత కుటుంబాల నుండి వచ్చిన వారేనని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో వ్యవసాయ రంగంలో ఆర్థికంగా ఎలా ఎదగాలి, అనవసర ఖర్చులను ఎలా తగ్గించుకోవాలి, సంపాదించిన డబ్బును ఏ మార్గాల్లో సురక్షితంగా పొదుపు చేయాలనే అంశాలను ఉదాహరణలతో విద్యార్థినులకు సులభంగా అర్థమయ్యేలా వివరించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేవతి మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో విద్యార్థులకు చదువుతో పాటు ఆర్థిక అవగాహన కల్పించడం ఎంతో అవసరమని, అలాంటి మంచి కార్యక్రమాన్ని తమ పాఠశాలలో నిర్వహించినందుకు ఎంఈఓకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ గడ్డి శ్రీనివాస్‌ను పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థినులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉషరాణి, మమత, వెంకన్న, సరళ, ప్రభ, సృజన, రాంచందర్ మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.



## కడియం జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/జనగామ :** స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. నియోజకవర్గ పరిధిలోని ఆయా మండలాలలో పార్టీ నాయకులు ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. 74 ఏళ్లు పూర్తి చేసుకుని 75వ సంవత్సరంలో అడుగు పెడుతన్న సందర్భంగా ఆయనకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జన్మదిన వేడుకలను సైతం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీ కడియం కావ్య, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సంక్షేమ సాధకుడు వైఎస్సార్



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** పేద ప్రజల సంక్షేమ సాధకుడు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కొనియాడారు. ప్రజానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి జయంతిని పురస్కరించుకుని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కరుణాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు టౌన్ ప్రెసిడెంట్ దేవన్, గ్రంధాలయ చైర్మన్ కోట రాజబాబు, దండు రమేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు భువన సుందర్, సమ్మయ్య, వెంకీ యాదవ్, ఒరము సమ్మన్న, మున్సిపల్ చైర్మన్ బుర్ర, వైస్ చైర్మన్ అంబాల శీను, పృధ్వి, కురుమల శీను తదితరులు పాల్గొన్నారు.

## సారా తయారుచేస్తే కఠిన చర్యలు

**ప్రజాపక్షం/కొడకండ్ల:** ఎవరైనా నాటు సారా తయారు చేసినా, అమ్మినా వారిపై కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ సీఐ సంతోష్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటు సారా తయారుచేస్తున్నారన్న సమాచారంతో మండల కేంద్రంలో ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ ఆధ్వర్యంలో జరిపిన దాడిలో నాటుసారా 10 లీటర్లు, చక్కెర 420 కేజీ, బెల్లం 162 కేజీలు, ఈస్ట్ పౌడర్ 21 కేజీలు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. నాటా సారా తయారు చేస్తున్న కున్‌సోతు సురేష్, మౌనిక, బానోతు రవి, శ్రీనివాస్‌లపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ రజిత, పద్మ, సిబ్బంది గఫూర్, మహేష్, శ్రీవాణి, సుభాష్ పాల్గొన్నారు.

## ఇద్దరి మృతికి కారణమైన నిందితుడి అరెస్ట్

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మద్యం మత్తులో నిర్లక్ష్యంగా కారు నడిపి ఇద్దరి మృతికి కారణమైన బమ్మెర గ్రామానికి చెందిన రాహుల్‌ను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ జానకిరాం రెడ్డి తెలిపారు. గుడివాడ చౌరస్తా వద్ద అతివేగంగా ఇన్నోవా కారుతో ద్విచక్ర వాహనాన్ని డీకొట్టడంతో పెంతల వెంకటలక్ష్మి మృతి చెందగా, ఆమె భర్తకు గాయాలయ్యాయి. అనంతరం గూడూరు గ్రామంలో మరో బైక్‌ను ఢీ కొనడంతో వడ్లకొండ రంజిత్ అక్కడికక్కడే మృతి చెందాడన్నారు. పరారయ్యేందుకు ప్రయత్నించిన నిందితుడిని గ్రామస్థులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. మద్యం సేవించి వాహనాలు నడుపొద్దని, ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలని సీఐ సూచించారు. ఈ సమావేశంలో ఎస్ఐ పవన్ కుమార్, కానిస్టేబుల్ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

## హమాలీ కార్మికుల కుటుంబాల్లో ఆశాజ్యోతి ఎమ్మెల్యే

### చింతలపల్లి రైల్వే గూడ్స్ షెడ్ కార్మికుల ఆధ్వర్యంలో ఘన సన్మానం

**ప్రజాపక్షం/సంగెం :** ప్రజాసంక్షేమం పట్ల నిబద్ధతతో పనిచేస్తూ, కార్మికుల పక్షపాతి గా నిలిచిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి చింతలపల్లి రైల్వే గూడ్స్ షెడ్ హమాలీ కార్మికులు ఘన స్వాగతం పలికారు. సంగెం మండలం చింతలపల్లి రైల్వే స్టేషన్ ఆవరణలో హమాలీలతో బుధవారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఎమ్మెల్యే రేవూరి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సుమారు 400 మంది హమాలీ కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించి, వారి కుటుంబాల్లో వెలుగులు నింపినందుకు గాను కార్మికులంతా ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ఎథిక్స్ కమిటీ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి గారిని కార్మికులు, స్థానిక నాయకులు శాలువాతో సత్కరించి, పూలబొకే అందించి ఆత్మీయంగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ.. నిరుపేద హమాలీల కష్టాలను గుర్తించి, ఏకకాలంలో 400 మందికి ఉపాధి మార్గం చూపడం ఆయన దార్శనికతకు, సేవాతత్పరతకు నిదర్శనమన్నారు. హమాలీ యూ నియన్ ప్రతినిధులు, కార్మికులు మరియు స్థానిక నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఒక మొక్క నాటి కాపాడుదాం

**ప్రజాపక్షం/నడికూడ :** హనుమకొండ జిల్లా నడికూడ మండలం పులిగిల్ల గ్రామంలో నర్సరీలో ఉన్న మొక్కలను ప్రతి ఇంటి ఇంటికి పంపిణీ చేస్తున్న భాగంలో గ్రామ ప్రజలకు మొక్కలను పంపిణీ చేస్తున్న గ్రామ సర్పంచ్ ఇనుగాల పద్మ ఐలోని, అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ మొక్కలు మానవజీవకోటికి మూలా ఆధారమని, మొక్కలను పెట్టి సంరక్షించాలని, అవి మనల్ని కాపాడతాయని వృక్షో రక్షతి రక్షితః అని మొక్కలు పెద్దగాయి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని నెలకొల్పుతాయని, పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని ప్రతి ఒక్కరు మొక్కలను నాటి సంరక్షించుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రసమల్ల మల్లికార్జున్, గ్రామ కార్యదర్శి రిజ్వాన,వార్డు సభ్యులు,ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జలసంరక్షణ కమిటీ బృందం సందర్శన

**ప్రజాపక్షం/వేలేరు:** వేలేరు మండలంలోని మల్లికుదుర్ల, పీచర, శాలపల్లి, వేలేరు గ్రామాలలోని ఇంకుడు గుంతలు,వాటర్ హార్వెస్టింగ్‌ల అభివృద్ధి పనులను కేంద్ర జల సంరక్షణ కమిటీ కమీషన్ అసిస్టెంట్ డైరెక్టర్ జెఎస్‌జెబి నోడల్ ఆఫీసర్ చైతన్య,అడిషనల్ డిఆర్‌డిఓ లక్ష్మీ ప్రసన్న,ఆధ్వర్యంలో సందర్శించారు,ఈసంధర్భంగా వారు మాట్లాడుతూ కుంటలు, నీటివనరులు, ఇంకుడు గుంతలు,నీటినిల్వ పద్ధతులపై ప్ర తిఒక్కరూ అవగాహన కలిగిఉండాలని అన్నారు, కార్యక్రమంలో అడిషనల్ డిఆర్‌డిఒ లక్ష్మీ ప్రసన్న,ఎపిఒ విజయ, ప్లాంటేషన్ ఆఫీసర్ శ్రీనివాస్‌రెడ్డి,మరిజె నర్సింగారావు తదితరులు పాల్గొన్నారు.

## కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో భూ నిర్వాసితులకు ఉద్యోగాలివ్వాలి

### రైల్వే ఉద్యోగుల జేఏసీ చైర్మన్ కొండ్ర నర్సింగరావు, కన్వీనర్ దేవులపల్లి రాఘవేందర్




**ప్రజాపక్షం/కాజీపేట :** కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో పనులు త్వరలో ప్రారంభం కాబోతున్న నేపథ్యంలో ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం 114 మంది రైతులు 160 ఎకరాల భూమిని చౌక ధరకు అందివ్వడం జరిగిందని, భూమి కోల్పోయిన భూ నిర్వాసితులకు, స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వెంటనే కల్పించాలని రైల్వే ఉద్యోగుల, ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ కొండ్ర నర్సింగారావు, కన్వీనర్ దేవులపల్లి రాఘవేందర్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం కాజీపేట రైల్వే జంక్షన్ సమీపంలో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో వారు మాట్లాడారు. రైల్వేలో అప్రెంటిసి పూర్తి చేసి ఉపాధి లేక నిరుద్యోగ యువత నిరాశతో ఉన్నదని వారికి ఇతర రాష్ట్రాలలో కల్పించిన మాదిరిగానే స్థానికులకు 50 శాతం ఉద్యోగం కల్పించాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. దక్షిణ భారతానికి ముఖద్వారంగా ఉన్న కాజీపేట రైల్వే జంక్షన్ ను రైల్వేజోన్‌గా ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నేదునూరి రాజమౌళి మాట్లాడుతూ 60 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో కమ్యూనిస్టు నాయకులు మడత కాళిదాస్, బిఆర్ భగవాన్ దాస్ నాయకత్వంలో వీరోచితంగా పోరాడి సాధించుకున్న కోచ్ ఫ్యాక్టరీలో స్థానిక నిరుద్యోగ యువతకు స్థానం కల్పించకపోవడం దుర్మార్గమైన చర్య అని ఖండించినారు. లేనియెడల ఈనెల 19న మడికొండ అంబేద్కర్ విగ్రహం నుండి కాజీపేట వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తామని హెచ్చరించారు. కొండ్ర నర్సింగరావు, దేవులపల్లి రాఘవేందర్ తిరుగని ప్రజాప్రతినిధి లేడు కలువని పార్టీ లేదని, కలువని ప్రజా సంఘం లేదని ఆవేదన వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ఎం. చుక్కయ్య, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మంద కుమార్, డెమొక్రటిక్ స్టూడెంట్ అసోసియేషన్ శ్రావణ్, భరత్ టి ఎస్ఎఫ్ బండారి సురేందర్,ఎమ్మార్పీఎస్ ఉద్యోగుల సంఘం నుండి మన్నె బాబురావు, వడ్డెర హక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి వల్లపు సమ్మయ్య,మాలమహానాడు నుండి అంకేశ్వరం రామచందర్ రావు, మునిగాల బిక్షపతి మాలోతి శంకర్,దీన బండ్లోజు రాజమణి పాల్గొనగా ఓరుగంటి సాంబయ్య కెవిపిఎస్ స్పందన సమర్పణ చేసినారు.

## ఓటరు జాబితా విజయవంతానికి గ్రామసభలు



**ప్రజాపక్షం/నెక్కొండః** ఓటరు జాబితా ప్రత్యేక సర్వే(ఎస్ఐఆర్) ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా, పూర్తి చేసేందుకు నెక్కొండ మండల యంత్రాంగం కసరత్తు ముమ్మరం చేసింది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలోని 54 మంది బూత్ లెవల్ అధికారులు(బిఎల్ఓలు) తమ పరిధిలో గ్రామసభలు నిర్వహించి ఓటరు వివరాలు సేకరణ, ధృవీకరణ ప్రక్రియను వేగవంతం చేశారు. గ్రామసభల్లో ఓటరు జాబితా సవరణ, కొత్త ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు తొలగింపులపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు చేపడుతున్నారు. ఇంటింటికి వెళ్ళి వివరాలు సేకరిస్తున్న బిఎల్‌ఓలు ప్రజల సహకారంతో సర్వేను ముందుకు తీసుకెళ్తున్నారు. ఈ సందర్భంగా తహసీల్దారు వేముల రాజ్‌కుమార్ మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రజాస్వామ్యానికి పునాది అని, ప్రత్యేక సర్వేను నిర్ణీత గడువులో పూర్తి చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ప్రజలతో పాటు అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా ప్రతినిధులు, సామాజిక సంస్థలు బిఎల్‌ఓలకు పూర్తి సహకారం అందించి సర్వే విజయవంతం కావడానికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు. సమగ్ర, తప్పులు లేని ఓటరు జాబితా రూపకల్పన లక్ష్యంగా అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## ప్రభుత్వం డీజిల్, పెట్రోల్ ధరలు వెంటనే తగ్గించాలి




**ప్రజాపక్షం/ఎల్కతుర్తి :** దేశంలో చమురు ధరలు తగ్గినందున కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రే లక్ష్మణ్ ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు, కార్మికుల పట్ల నిర్లక్ష్య ధోరణి వహిస్తుందని వారన్నారు. కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ ధరలు పెంచడం పట్ల సామాన్య ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ప్రజలపై భారం పడకుండా చేయాలని ప్రభుత్వానికి ఈ సందర్భంగా హెచ్చరించారు. అదేవిధంగా గ్రామీణ ఉపాధి పథకాన్ని పేరు మార్చి గత ప్రభుత్వం చేసినటువంటి సూచనలు, నిబంధనలు తొలగించి కొత్త నిబంధనలు తీసుకోవడం పట్ల గ్రామీణ ఉపాధి కూలీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీకి ఎక్కువ నిధులు ఇచ్చేదని, దాన్ని రాష్ట్ర ప్రభుత్వాలపై భారం పడినందున గ్రామీణ ప్రజలకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం అట్టి చట్టాన్ని ఉపసమరించుకొని మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని మేము కేంద్ర ప్రభుత్వాన్ని సమావేశం ద్వారా హెచ్చరిస్తున్నాం అన్నారు.ఈ సమావేశంలో సిపిఐ ఎల్కతుర్తి మండల కార్యదర్శి శనిగరపు రాజకుమార్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు జూపాక రవీందర్, నాయకులు ఎర్ర ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు

## ఆపదలో అండగా గ్రామ నాయకత్వం



**ప్రజాపక్షం/నెక్కొండః** కష్టకాలంలో అందించిన చేయూతే అసలైన మానవత్వానికి నిదర్శనమే విషయాన్ని బంజేరుపల్లి గ్రామ ప్రజా ప్రతినిధులు మరోసారి చాటి చెప్పారు. గ్రామంలోని ఎస్‌సి కాలనీకి చెందిన గాలి అశోక్ తల్లి మరియమ్మ ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబాన్ని బుధవారం సర్పంచ్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు భూక్య రమేష్ రాథోడ్ పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిఇ తెలియజేసిన ఆయన వ్యక్తిగతంగా రూ.5వేల ఆర్థికసాయం అందించి కష్టకాలంలో గ్రామ పంచాయతీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఉప సర్పంచ్ ఎర్ర సుజాత రాజు కూడా కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందజేసి మానవీయ స్పందన చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాధిక, వార్డు సభ్యులు మౌనిక రాజ్‌కుమార్, గాలి బిక్షపతి, రాజేష్, రమేష్, భాస్కర్, సభ్యులు పాల్గొన్నారు.

## అండగా సిఎం రిలీఫ్ ఫండ్



**ప్రజాపక్షం/నెక్కొండః** నెక్కొండ పట్టణానికి చెందిన పసునూరి అఖిల్‌కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ.48వేల ఆర్థికసాయం చెక్కును బుధవారం గ్రామ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, ఉప సర్పంచ్ సింగం శ్రావణి ప్రశాంత్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపద సమయంలో ముఖ్యమంత్రి సహాయనిధి పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఎంతో ఊరటనిస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చెక్కు అందజేత కార్యక్రమంలో వార్డు సభ్యులు ఎండి అమీర్, భూక్య రవికుమార్, ముద్దరబోయిన శ్రీకాంత్, దేవనబోయిన విజేందర్, కక్కెర్ల విజయ, మోటం మౌనిక, కందిక ఉమాతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కడియం జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** మానసిక దివ్యాంగ పిల్లలతో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తన పుట్టినరోజు వేడుకలను జరుపుకున్నారు. హన్మకొండ కనకదుర్గ కాలనీలోని ఎమ్మెల్యే నివాసంలో తన జన్మదిన వేడుకలను మల్లికాంబ మనోవికాస కేంద్రానికి చెందిన మానసిక దివ్యంగా చిన్నారులతో కలసి జరుపుకున్నారు. చిన్నారులతో కలసి కేక్ కట్ చేశారు. చిన్నారులను ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి చిన్నారులకు స్వయంగా స్వీట్లు తినిపించి, వారితో సన్నిహితంగా మమేకమయ్యారు. ఈ సందర్భంగా చిన్నారులు ఎమ్మెల్యేకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## గురుపౌర్ణమి అన్నదాన కార్యక్రమం కరపత్రిక ఆవిష్కరణ

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** సేవను మించిన పూజ లేదన్న ప్రముఖ చార్టర్డ్ అకౌంటెంట్ త్రిపురానేని గోపీచంద్ ఈ నెల 29న వైభవంగా గురుపౌర్ణమి వేడుకలు సాయి సేవాదళ్ గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని సాయి సేవాదళ్ ఆధ్వర్యంలో ఈ నెల 29వ తేదీన నిర్వహించనున్న అన్నదాన ఆధ్యాత్మిక కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రికను ప్రముఖ చార్టర్డ్ అకౌంటెంట్ త్రిపురనేని గోపీచంద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవను మించిన పూజ లేదని పేర్కొన్నారు. సాయి సేవాదళ్ వారు నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతగానో ఉపయోగకరంగా ఉండడంతో పాటు సాయిబాబు బోధించిన మానవసేవే మాదవసేవ అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకుళ్తున్నాయని అభినందించారు. సాయి సేవాదళ్ అధ్యక్షులు ఆరుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నెల 29వ తేదీన గురుపౌర్ణమి మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. షిర్డీలో నిర్వహించే విధంగా నాలుగు హారతులు ఓం సాయి శ్రీ సాయి జయ జయ సాయి అఖండ ఏకనామ జపం, మధ్యాహ్నం మహా అన్నదానం, సాయంత్రం పల్లకి ఉత్సవం తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సాయి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాయి సేవాదళ్ ప్రతినిధులు బాచువాల విజయ్‌కుమార్, చిట్టిమల్ల విజయ్‌కుమార్, బాసాని రాజేంద్రప్రసాద్, పసుపులేటి రవీందర్, వేముల శ్రీనివాస్, అడ్డగూడి కళ్యాణ్, రవీంద్రాచారి, కటకం అశోక్, మాదారపు శివ శంకర్, ఇగవా సాయి పాల్గొన్నారు. అలాగే సాయిబంధు మహిళా పొదుపు సంఘం సభ్యులు ఆరుట్ల ప్రసూన, తంగెళ్లపల్లి స్వరూప, చిన్నాల హారిక, వేముల కమల, మాదారపు రజని, తదితరులు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గ్రామ ప్రజల వద్దకే సంత

### చర్లపల్లి సర్పంచ్ బండి రేణుక శంకర్

**ప్రజాపక్షం/నడికూడ :** హనుమకొండ జిల్లా నడికూడ మండలం చర్లపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ బండి రేణుక శంకర్ ముదిరాజ్,ఉప సర్పంచ్ మామిడాల శ్రీనివాసరెడ్డి, గ్రామపంచాయతీ వార్డు మెంబర్స్ అందరి సమక్షంలో కూరగాయల సంత ప్రారంభించామని సర్పంచ్ బండి రేణుక శంకర్ తెలియజేశారు. వారు మాట్లాడుతూ గ్రామ ప్రజల అవసరాలను తీర్చడమే నా కర్తవ్యమని గ్రామ ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకుంటానని గ్రామాభివృద్ధి నా ధ్యేయమని,ఈ సంత ప్రతి మంగళవారం కొనసాగుతుందని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మీ సేవలో యూరియా బుకింగ్ సౌకర్యం

ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్

**ప్రజాపక్షం/ములుగు:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అత్యంత అవసరమైన యూరియా బుకింగ్ సేవను మీ సేవ ద్వారా అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ సర్వీసు ద్వారా రైతులు సులభంగా యూరియా బస్తాలను ముందస్తుగా బుక్ చేసుకునే అవకాశం కల్పించబడింది. ఇప్పటికే అనేక మంది రైతులు ఫర్టిలైజర్ మొబైల్ యాప్ ద్వారా యూరియా బస్తాలను బుక్ చేసుకుంటున్నారు. అయితే యూరియా బుకింగ్ విధానం తెలియని రైతు సోదరులు తమ సమీప మీ సేవా కేంద్రాన్ని సందర్శించి సులభంగా యూరియా బుకింగ్ చేసుకోవచ్చని ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ సామజి దేవేందర్ తెలిపారు. ఈ సర్వీసును పొందడానికి రైతులు తమ పట్టాదారు పాసు పుస్తకం జిరాక్స్ కాపీ, రిజిస్టర్డ్ మొబైల్ నెంబర్ వివరాలతో సమీప మీ సేవ కేంద్రాన్ని సందర్శించాలని, సంబంధిత వివరాలను నమోదు చేసిన అనంతరం ప్రభుత్వం నిర్ణయించిన యూరియా బస్తాలను మీ సేవ ద్వారా బుక్ చేసుకోవచ్చు. బుకింగ్ అనంతరం రైతులకు యూరియా బుకింగ్ ఐడితో కూడిన రసీదు అందజేయబడుతుంది. అలాగే పోడు పట్టాలు కలిగిన రైతులు కూడా ఈ సేవను వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. ఈ సర్వీసు అమలుకు సంబంధించి ములుగు జిల్లా మీసేవ నిర్వాహకులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ప్రభుత్వం ఈ సేవకు రూ.10 సేవా రుసుము నిర్ణయించినందుకు రైతులు చెల్లించి ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని సూచించారు. అదేవిధంగా రైతులు తమ మొబైల్ నెంబర్ మార్పు చేసుకోవాలనుకున్నా లేదా కౌలు రైతులు యూరియా బుకింగ్ చేయాలనుకున్న సంబంధిత రైతు వేదికలోని అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్‌ను సంప్రదించి మొబైల్ నెంబర్ మార్పు చేసుకోవచ్చు. అలాగే అసలు పట్టాదారు అనుమతితో కౌలు రైతుగా నమోదు చేసుకొని యూరియా బుకింగ్ సదుపాయాన్ని పొందవచ్చని తెలిపారు. అలాగే పట్టాదారుగా నమోదై ఉండి డిజిటల్ సంతకం పూర్తి కాని భూములు కలిగిన రైతులు కూడా తమ ఆధార్ నెంబర్ ఆధారంగా యూరియా బుకింగ్ చేసుకోవచ్చని ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ తెలిపారు.



## జాడి రాంబాబుకు సన్మానం

**ప్రజాపక్షం/కన్నాయిగూడెం :** ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం గ్రామంలో మంగళవారం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్పిఎస్) ఆధ్వర్యంలో నూతన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా ఎన్నికైన పిడిత బడుగు బలహీన వర్గాల చెందిన జాడి రాంబాబును ఎమ్మార్పీఎస్ నాయకులు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వాసంపల్లి నరసింహారావు మాదిగ మాట్లాడుతూ మండలంలోని పిడిత దళిత అనగారిన వర్గాల ప్రజలకు మీ వంతుగా సంక్షేమ రంగాల్లో దళిత వర్గాల ప్రజలను ముందుకు తీసుకుపోవాలని వారి సంక్షేమం పట్ల పూర్తిస్థాయిలో వారిని అభివృద్ధి చెందే విధంగా మీరు దోహదపడాలని మండలం ఏర్పడ్డాక దళిత పీడకవర్గాలకు చెందిన జాడి రాంబాబుకు జాతీయ పార్టీలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడిగా అవకాశం రావడం మండలంలోని ఉన్న దళిత పీడిత వర్గాల పక్షాన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకత్వానికి కృతజ్ఞత ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా నాయకులు వాసంపల్లి సతీష్ మాదిగ, ఎంఎస్పీ మండల అధ్యక్షులు చిట్యాల నరేష్ మాదిగ, కాంగ్రెస్ పార్టీ నాయకులు చర్ప పగిడయ్య తదితరులు పాల్గొన్నారు.

## సర్ ఓటరు సవరణపై బిఆర్ఎస్ పర్యవేక్షణ

**ప్రజాపక్షం/ములుగు:** ములుగు జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణబాబు ఆదేశాల మేరకు మంగపేట మండలంలోని దోమెడ, చుంచుపల్లి, కత్తిగూడెం, నిమ్మగూడెం గ్రామ పంచాయతీల్లో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని బిఆర్ఎస్ జిల్లా యువ నాయకుడు బాడిశ నాగరమేష్ బిఎల్ఏలు, స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఇంటింటికి వెళ్ళి ఎన్యూమరేషన్ ఫారాలు సక్రమంగా నింపే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఓటు హక్కు ప్రాధాన్యతను వివరిస్తూ వివరాలు నమోదు చేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అలాగే బిఎల్ఓలు, బిఎల్ఏలు ఫారాల పరిశీలనలో ఎలాంటి పొరపాట్లు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు రొడ్డ సుదర్శన్, కొమరం పుల్లారావు, చింత చందర్‌రావు, పుల్లారావు, కిషోర్, ప్రసాద్, బాలకృష్ణ, నాయకులు సద్దాం సంతోష్, మహేష్, నరేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/జనగామటౌన్:** జిల్లాలో న్యాయశాస్త్రం పూర్తి చేసి 202627 విద్యా సంవత్సరం న్యాయ శిక్షణ పొందేందుకు ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి డా. బి విక్రమ్ కుమార్ తెలిపారు. శిక్షణలో మూడేళ్ల పాటు నెలకు రూ.3వేల ఉపకార వేతనం, పుస్తకాలు, ఫర్నీచర్ కొనుగోలుకు రూ.50వేలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు జులై 31లోపు తెలంగాణ ఈ పాస్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు.

# ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు





**ప్రజాపక్షం/ములుగు:** మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. మంత్రి ధనసరి అనసూయ(సీతక్క) ఆదేశాలు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా ఆత్మ చైర్మన్ చిటమట రఘులు మాట్లాడుతూ వైఎస్ఆర్ సంక్షేమ పాలనకు మారుపేరుగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుడ్ల దేవేందర్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి తాజుద్దీన్, ఆర్‌టిఏ సభ్యుడు వసంత శ్రీనివాస్, జిల్లా సెక్రటరీ ఎండి ఖలీల్ ఖాన్, జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, పిఏసిఎస్ వైస్ చైర్మన్ చెన్నూరి బాలరాజు, మండల, జిల్లా కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యువజన, మహిళా నాయకులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/జనగామ :** మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశానుసారం నియోజకవర్గ కార్యాలయంలో రాజశేఖర్ రెడ్డి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దోర్నాల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా లేబర్ అడ్డా ప్రాంగణంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం నియోజకవర్గ కార్యాలయంలో రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ చైర్మన్ బాలమణి శ్రీనివాస్, మార్కెట్ చైర్మన్ శివరాజ్ యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ మహేందర్ రెడ్డి, నాయకులు కళ్యాణి, శ్రీనివాస్, కరుణాకర్ రెడ్డి, రజినీ, అనిత, మల్లారెడ్డి, శ్రీనివాస్, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

జనగామ డీసీసీ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీ నారాయణ నాయక్ ఆధ్వర్యంలో మాజీ సీఎం డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు, యాదగిరిగుట్ట ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు డా. లక్ష్మి నారాయణ నాయక్, మాజీ మున్సిపల్ చైర్మన్ సుధాకర్, డీసీసీ ఉపాధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, బాల్ రెడ్డి, రవి, నాయకులు శ్రీనివాస్, సుంకరి శ్రీనివాస్ రెడ్డి, ఇందిర, మల్లేష్, నారాయణ రెడ్డి, అభిగౌడ్, సిద్దారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కట్కం అశోక్ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.బుధవారం మండల కేంద్రంలోని శ్రీపాద చౌక్ వద్ద రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేసారు.ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కట్కం అశోక్ ,జిల్లా గ్రంథాలయ చైర్మెన్ కోట రాజబాబు మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే పరమావధిగా పాలన సాగించిన మహా నాయకుడు రాజశేఖర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీజ,బ్లాక్ కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షుడు అన్సార్ ఖురేషి,కాళేశ్వరం దేవస్థాన మాజీ చైర్మెన్ గుడాల శ్రీనివాస్,కాటారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి ఇర్షాద్, మాజీ ఎంపిటిసి రామారావు,సీనియర్ నాయకుడు వామన్‌రావు,కలికోట వరప్రసాద్,కలీం,కోట సమ్మయ్య, నాయకులు రాఘవేంద్ర,జగదీష్,రవిచందర్, దుర్గయ్య,వార్డు సభ్యులు నయామ్, మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిపై కమిషనర్ దృష్టి సారించాలి

**ప్రజాపక్షం/ములుగు:** ములుగు మున్సిపాలిటీ నూతన పాలక వర్గం ఏర్పడి ఐదు నెలలు గడుస్తున్నా పనులు ఆశించిన స్థాయిలో జరగడం లేదని 9వ వార్డు కౌన్సిలర్ గండ్రకోట వాణి కుమార్ ఆరోపించారు. బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఆమె మాట్లాడుతూ నిధుల కొరత, అధికారుల అలసత్వంతో వార్డుల్లో పారిశుధ్య పనులు, దోమల నివారణ చర్యలు, మురుగు కాలువల శుభ్రత, పిచ్చి మొక్కల తొలగింపు వంటి పనులు నత్తనడకన సాగుతున్నాయని అన్నారు. 132 మంది సిబ్బంది ఉన్నప్పటికీ ప్రతి వార్డుకు కనీసం ఇద్దరు సఫాయి కార్మికులను కేటాయించడం లేదని విమర్శించారు. 9వ వార్డులో 46 విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నాయని, వాటి స్థానంలో కొత్త స్తంభాలు ఏర్పాటు చేయాలని పలుమార్లు వినతులు ఇచ్చినా చర్యలు తీసుకోలేదన్నారు. అలాగే చెత్త సేకరణకు కొత్త వాహనాలు, చెత్తకుండీలు ఏర్పాటు చేస్తామని చెప్పినా ఇప్పటికీ అమలు కాలేదని పేర్కొన్నారు. రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాల్లో నాణ్యత లోపించిందని, అవసరం లేని చోట పనులు చేపట్టి ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారని ఆరోపించారు.9వ వార్డులో రోడ్లు, డ్రైనేజీ సౌకర్యాలు అత్యవసరంగా కల్పించాలని డిమాండ్ చేశారు. డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. ప్రజల నుండి పన్నులు వసూలు చేస్తున్న మున్సిపాలిటీ, తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాలు కూడా సమర్థంగా కల్పించాలని సూచించారు.

## వైఎస్ఆర్ జయంతి

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సిరెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పార్టీ నాయకులు, యువజన నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్-బిఆర్ఎస్ పార్టీలు దొందూ దొందే

**ప్రజాపక్షం/టేకుమట్ల:** మండలంలో యథేచ్ఛగా కొనసాగుతున్న ఇసుక అక్రమ రవాణా మాఫియా ఆగడాలను నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ మండల ప్రధానకార్యదర్శి బండారి సమ్మయ్య,జిల్లా నాయకులు కూర సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చందుపట్ల కీర్తిరెడ్డి,జిల్లా అధ్యక్షుడు ఏడునూతల నిశీధర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో విచ్చలవిడిగా సాగిన ఇసుక మాఫియా, ప్రభుత్వం మారిన తర్వాత కాంగ్రెస్ పాలనలోకూడా ఏమాత్రం తగ్గలేదని తీవ్రంగా విమర్శించారు.అందుకే కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు దొందూ దొందే అని ప్రజలు భావిస్తున్నారని అన్నారు. మండలంలో బహిరంగంగానే ఇసుక అక్రమ రవాణా కొనసాగుతున్నప్పటికీ ప్రభుత్వం, సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.ప్రజల సహజ వనరులను పరిరక్షించాల్సిన ప్రభుత్వం వాటిని కొందరు అక్రమార్కుల చేతుల్లోకి వెళ్లేలా



చేస్తుందని మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి హయం లో జోరుగా ఇసుక దందా జరుగుతే ప్రస్తుత ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అప్పుడు ఇసుక అక్రమాలపై తీవ్ర స్థాయిలో ధర్నాలు, ఆందోళనలు నిర్వహిస్తూ, తాను గెలిస్తే నియోజకవర్గంలో ఇసుక దందాను పూర్తిగా నిర్మూలిస్తానని ప్రజలకు హామీ ఇచ్చిన ప్రస్తుత ఎమ్మెల్యే ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత అదే ఇసుక దందా యథేచ్ఛగా కొనసాగుతున్న ఎందుకు అరికట్టడం లేదని ప్రశ్నించారు. లేకపోతే భారతీయ జానతా పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను కలుపుకోని మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు భారీ ఆందోళనలు ,ధర్నాలు,నరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఓబిసి జిల్లా అధ్యక్షుడు దేశెట్టి గోపాల్,మండల ఉపాధ్యక్షుడుశ్రీపతి రవి,గుండబోయిన తారపతి, బట్టల మొగిలి, రామారావు,తిరుపతి, అనిల్, సాయికిరణ్, రవిందర్, వెంకన్న, సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్‌రెడ్డి పాల్గొన్నారు.

## దప్పుచప్పుళ్ళ మధ్య పీరీల ఊరేగింపు..

ప్రజాపక్షం/నర్సింహులపేట: మండలంలోని జయపురం గ్రామంలో హొజ్రత్ బాబా సాహెబ్ దర్గా షరీఫ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఉత్సవాలు చేపట్టారు.ఈ సందర్భంగా జయపురం గ్రామం నుంచి పీరీలను ఊరేగింపుగా తీసుకువచ్చారు.బుధవారం మండల కేంద్రంలోని వీధుల్లో పీరీల ఊరేగింపు అత్యంత వైభవంగా జరిగింది.డప్పుచప్పుళ్లు,సాంప్రదాయ వాద్యాల నడుమ భక్తులు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ పీరీలను తీసుకెళ్లారు.ఉత్సవాల్లో హిందూ, ముస్లిం మతాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మతసామరస్యానికి ప్రతీకగా నిలిచారు. కార్యక్రమంలో మహ్మద్ నజీర్ పాషా,రమేష్ బాబు, మస్తాన్, గౌస్, ఇమ్రాన్, అశోక్‌బాబు, మహ్మద్ అలీ, రవీందర్, యాకుబ్, యాకన్న, నయీమ్ పాషా పాల్గొన్నారు.

## వైయస్సార్ జయంతి వేడుకలు



ప్రజాపక్షం/రఘునాథపల్లి: మండల కేంద్రం లోని బస్టాండ్ ఆవరణలో బుధవారం దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి, స్టేషన్ ఘణపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాదె మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారు జోడు రాంబాబు పాల్గొని పార్టీ కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి వైయస్సార్ కు, కడియంకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి నామాల బుచ్చయ్య, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మేకల నరేందర్, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ యువజన నాయకుడు నీలం యువరాజ్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కావటి భాస్కర్ యాదవ్, జనగామ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు పర్వ సిద్దేశ్, మహ్మద్ బాషు మియా,బంద కుమారస్వామి, నాయకులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

ప్రజాపక్షం/జనగామ టౌన్: ఈనెల 10న జరిగే వామపక్ష విద్యార్థి సంఘాల విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పొదల లవకుమార్ పిలుపునిచ్చారు. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నాయకుల సమావేశంలో ముఖ్య అతిథిగా లవకుమార్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ విద్యా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 10న వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న విద్యా సంస్థల బంద్‌ను జయప్రదం చేయాలన్నారు. వివిధ డిమాండ్లపైన జరిగే విద్యాసంస్థల బంద్‌కు మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మనీత్ రాజ్, సాత్విక్ రెడ్డి, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు నాణ్యమైన విద్య సాధనకు కృషి చేయాలి



జిల్లా విద్యాశాఖాధికారి అల్వాల సత్యనారాయణమూర్తి

ప్రజాపక్షం/మహబూబాబాద్: ఇంటిగ్రేటెడ్ టీచర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ద్వారా నాణ్యమైన విద్య సాధనకు ఉపాధ్యాయులు కృషి చేయాలని మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి అల్వాల సత్యనారాయణమూర్తి సూచించారు. జిల్లాలో నిర్వహిస్తున్న ఇంటిగ్రేటెడ్ టీచర్స్ ట్రైనింగ్ ప్రోగ్రాం ఫర్ క్వాలిటీ లెర్నింగ్ త్రూ ట్రాన్స్‌ఫర్మేటివ్ క్లాస్ రూమ్ ప్రాక్టీస్ క్రింద మహబూబాబాద్ మోడల్ స్కూల్ పాఠశాలలో శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న175 మంది ఉపాధ్యాయులను ఉద్దేశించి జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులలో 21వ శతాబ్దపు నైపుణ్యాలను పెంపొందించేందుకు తరగతి గది బోధనలో వినూత్న మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ శిక్షణ ద్వారా ఉపాధ్యాయులు విద్యార్థి కేంద్రిత బోధన, చురుకైన అభ్యాసం, సాంకేతికత వినియోగం, నిరంతర మూల్యాంకనం వంటి అంశాలపై సమగ్ర అవగాహన పెంపొందించుకొని వాటిని పాఠశాలల్లో సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.శిక్షణలో నేర్చుకున్న అంశాలను కేవలం శిక్షణా కేంద్రానికే పరిమితం చేయకుండా, ప్రతి తరగతి గదిలో ఆచరణలో పెట్టినప్పుడే విద్యార్థుల అభ్యాస ఫలితాలు మెరుగుపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో శిక్షణ నిర్వాహకులు, ఏ సి జి ఈ మండుల శ్రీరాములు. ఏఎంఓ మోత్కూరి వెంకటేశ్వర్లు, ఎఫ్ఏఓ బానోత్ శంకర్ నాయక్. సిఎంఓ వంగ సురేష్. ఏఎస్‌సి సంతోష్ జిల్లా. రిసోర్స్ పర్సన్లు, ఫిజికల్ సైన్స్ సబ్జెక్టులో యు.శ్రీరాములు. జిటి రమేష్ వందన సిహెచ్ సంపత్ హిందీ సబ్జెక్టులో ఎండి.. అబ్దుల్ వహీద్. పూల్ రాజ్. ప్రేమ్ సాగర్. నబి. మరియు ఇంగ్లీష్ సబ్జెక్టులో ఏ. అంతోని డిసౌజా. జి సతీష్. బి సత్యనారాయణ. పి నవీన్ మరియు సిఆర్‌పిలు అరుణ. వీరన్న బాబూలాల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పర్యావరణం పైన పోస్టల్ మేకింగ్ పోటీ

ప్రజాపక్షం/మహబూబాబాద్ : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల మహబూబాబాద్ లో లైన్స్ క్లబ్ ఆఫ్ కురవి త్రిపుర ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం పర్యావరణము పైన పోస్టల్ మేకింగ్ కాంపిటీషన్ నిర్వహించడం జరిగినది. సాయంత్రం ప్రధానోపాధ్యాయులు భూక్య సిరి నాయక్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సిడబ్ల్యుసి చైర్ పర్సన్ డాక్టర్ నాగవాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ నేటి విద్యార్థులు కాలుష్య సమాజాన్ని కాపాడుకుంటూ ఎలాంటి ఒత్తిడికులు లోను కాకుండ దృఢ సంకల్పంతో ఎదగాలని, సమాజంలో వస్తున్న మార్పులను అధిగమించి ఆదర్శవంతమైన జీవితాలను సాధించాలని కోరారు లైన్స్ క్లబ్ అధ్యక్షురాలు సాదుల సరిత మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు మీరు ఎంత క్రమశిక్షణతో ఈ పర్యావరణాన్ని కాపాడు




కుంటే రానున్న తరాలకి మార్గదర్శకులు అవుతారు. ఇంకా ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సెక్రటరీ కన్నె సులోచన, వడ్డీ జ్యోతి సభ్యులు విజయ, శీనా బిజు, స్వాతి, ఉష మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం కేదాసు వాసుదేవ్, షరీరాం, మాధవి, ప్రతిభ, లత, శ్రీదేవి, కళ్యాణి, పద్మావతి, రవీందర్, దివ్యభారతి, నరేష్, శ్రీధర్ ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# ఉద్యమకారుడు వీరస్వామికి ఘననివాళి

ప్రజాపక్షం/గార్ల : తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు పిల్లలమర్రి వీరస్వామి పార్థీవ దేహానికి తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య నాగేశ్వర రావు గార్ల మండల ఉద్యమకారులతో కలిసి ఘననివాళి అర్పించారు. మలిదశ ఉద్యమకారుడు పిల్లలమర్రి వీరస్వామి బుధవారం తెల్లవారు జామున గుండె పోటు తో మ రణించారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ వీరస్వామి కుటుంబానికి ఉద్యమకారుల సంఘం అండగా ఉం టుందని, ప్రభుత్వం నుండి ఆర్థికంగానే కాకుండా వారి కు టుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చేవరకు ప్రభుత్వంపై ఒత్తి డి తెచ్చి అన్నివిధాలా ఆదుకునేలా పోరాడుతామని హామీ ఇచ్చారు. కుటుంబ సభ్యులకు ప్రాగాఢ సానుభూతి తె లిచజేసారు. మండల మలిదశ ఉద్యమకారులు అంత్యక్రియల లో పాల్గొని తమవంతు సహయ సహకారాలు అందించా రు.

# ఉపాధ్యాయులకు వెంటనే పిఆర్‌సి ప్రకటించాలి



టిపిటిఎఫ్ డిమాండ్

ప్రజాపక్షం/కమలాపూర్ : రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు, ఉపాధ్యాయులకు వెంటనే పిఆర్‌సి ని ప్రకటించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నబోయిన తిరుపతి డిమాండ్ చేశారు. బుధవారం కమలాపూర్ మండలంలో టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బత్తిని శ్రీరామాంజనేయులు అధ్యక్షతన టిపిటిఎఫ్ సీనియర్ నాయకులు, ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ టిపిటిఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నబోయిన తిరుపతి మాట్లాడుతూ... ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను తీవ్రంగా ఖండించారు. రేషనలైజేషన్ పేరుతో పాఠశాలల సంఖ్యను తగ్గించే అశాస్త్రీయ విధానానికి స్వస్తి పలకాలని ఆయన డిమాండ్ చేశారు. సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని, ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఒక ప్రధానోపాధ్యాయ పోస్టును మంజూరు చేయాలని కోరారు. అలాగే పెండింగ్ లో ఉన్న ఆరు డిఏలను విడుదల చేయడంతో పాటు మూడేళ్ళుగా దాటవేస్తున్న పిఆర్‌సి ని వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. 317 బాధితులకు న్యాయం చేస్తూ బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రావుల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి గొడిశాల సత్యనారాయణ, రాష్ట్ర కౌన్సిలర్ ముత్యాల రఘుపతి, సీనియర్ నాయకులు సూద రాజేందర్, కోల రాజమల్లు, బిల్లా సుబ్బారావు, పిల్లల జయ ప్రకాష్, అంకతి సదానందం, సుదర్శన్, గోవర్ధన్, ఉపేందర్ రెడ్డి, భోగ రమేష్, రఘుపతి యాదవ్, రామచంద్రం, బాలయ్య, పరుశరాములు, బాసిరి శ్రీనివాస్, కుమారస్వామి, హరికృష్ణ, జిల్లా నాయకులు గొడిశాల రమేష్, చంద్రగిరి లక్ష్మయ్య, ఇప్పకాయల కుమారస్వామి, లకుం భాస్కర్, పాలకుర్తి సదానందం, సారయ్య, వెంకన్న, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రం చిన్నారుల భవిష్యత్తుకు సోపానం



ములుగు ప్రాజెక్టు సిడిపిఓ కూచన శిరీష

ప్రజాపక్షం/వెంకటాపూర్ (రామప్ప) : చిన్నారులలో మేధాభివృద్ధి జరగాలంటే గ్రామంలోని అంగన్వాడి పాఠశాలకు పంపాలని ములుగు ప్రాజెక్టు సిడిపిఓ కూచన శిరీష అన్నారు. బుధవారం మండలంలోని నర్సాపూర్ గ్రామంలో జరిగిన ప్రథం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రంలో అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపిఓ శిరీష తో పాటు గ్రామ సర్పంచ్ రుద్రమదేవి పాల్గొని మాట్లాడారు. పాఠశాల బాగుంటేనే గ్రామానికి గుర్తింపు ఉంటుందని, 3 6 సంవత్సరాల పిల్లలను అంగన్వాడి కేంద్రానికి పంపాలని, పిల్లల మానసిక, భాషా, బుద్ధి వికాసాలు అభివృద్ధి చెందుతాయన్నారు. గ్రామంలోని చిన్నారులను ప్రైవేటు పాఠశాలలకు పంపవద్దని, పుస్తకాల బరువులు, పాఠశాల ఫీజులు, బస్సు ఫీజులు మన తాకతుకుమించి ఉంటాయని తెలిపారు. గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత గ్రామస్తులదేనని పేర్కొన్నారు. విద్యతోపాటు వినయం, విధేయత కూడా నేర్పిస్తారని అన్నారు. కార్యక్రమానికి వచ్చిన తల్లులను ద్దేశించి పిల్లల భవిష్యత్తు అంగన్వాడీ టీచర్ల చేతిలోనే ఉందని, వారిని ఉన్నతులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత వారిపై ఉందని ప్రథం స్వచ్ఛంద సంస్థ మాస్టర్ ట్రైనర్ నాగేశ్వర రావు అన్నారు. అనంతరం తల్లుల సమక్షంలో పిల్లల అభివృద్ధిని లెక్కించడానికి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు పుస్తకాలు, రిపోర్టు కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తల్లులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ జయంతి వేడుకలు

ప్రజాపక్షం/కమలాపూర్: కమలాపూర్ మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ మాజీ సిఎం, దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి కార్యక్రమాన్ని డిసిసి ప్రధాన కార్యదర్శి మాట్ల రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల మధ్యలో ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వైఎస్ఆర్ చేసినటువంటి అనేక పథకాల గురించి గుర్తు చేశారు. అనంతరం మండల రజక సంఘం ఆధ్వర్యంలో భూమికోసం, భుక్తి కోసం, విముక్తి కోసం భూస్వాముల పై పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ విగ్రహా నిర్మాణం కోసం భూమి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవిందర్, కమలాపూర్ మేజర్ గ్రామపంచాయతి సర్పంచ్ పబ్బు సతీష్, శనిగరం సర్పంచ్ కొత్త పల్లి రాజు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బాలసాని రమేష్ గౌడ్, డాక్టర్ మౌటం కుమారస్వామి, సర్పంచ్ వాసాల శ్రీనివాస్, ఉప సర్పంచ్ పుల్ల శ్రీనివాస్, తడక శ్రీకాంత్, పోడేటి బిక్షపతి, డైరెక్టర్ జనగాని శివకృష్ణ, కిన్నెర కృష్ణమూర్తి, నాంపల్లి ప్రభాకర్, కెత్త రవి, కొండపాక మనీష్, పెరుమాండ్ల పరశురాములు, ఆకునూరి సాంబయ్య, జన్ను వేణు, బాలపురి కనక రత్నం, వైనాల సాంబయ్య, గాలిబు నవీన్, చేరాల రోహిత్, ఆడెపు శ్రీకాంత్, జన్ను బిక్షపతి, మాట్ల కళ్యాణ్, రజక సంఘం నాయకులు, రజక సంఘ నాయకులు పాల్గొన్నారు.

## రామంచ కోలుకోవాలి

మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

ప్రజాపక్షం/నడికూడ : హనుమకొండ జిల్లా నడికూడ మండలం వరికోల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు రామంచ రాజేందర్ ప్రమాదవశాత్తు గాయపడి హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆసుపత్రికి వెళ్లి వారిని పరామర్శించారు.ఈ సందర్భంగా రాజేందర్ ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్న చల్లా ధర్మారెడ్డి,వారికి మెరుగైన వైద్య సేవలు అందించి త్వరగా కోలుకునేలా చూడాలని వైద్యులను కోరారు.అలాగే రాజేందర్ సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకోవాలని అందరితో సంతోషంగా ఉండాలని ఆకాంక్షిస్తూ,వారి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని కల్పించారు.మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## మై భారత్ ఇంటెన్సివ్ రిజిస్ట్రేషన్ డ్రైవ్‌కు శ్రీకారం

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**ప్రజాపక్షం / సంగారెడ్డి :** జిల్లాలో మై భారత్ ఇంటెన్సివ్ రిజిస్ట్రేషన్ డ్రైవ్‌కుజిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ శ్రీకారం చుట్టారు . మైభారత్ ఇంటెన్సివ్ రిజిస్ట్రేషణ్ డ్రైవ్ (జులై 1 ఆగస్టు 15, 2026 సందర్బంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ యువతను మై భారత్ పోర్టల్లో నమోదు చేసుకోవాలని పిలుపు నిచ్చారు. దేశంలోని 15 నుండి 29 సంవత్సరాల మధ్య వయస్సు గల యువత mvbharat.gov.in వెబ్ సైట్ ద్వారా నమోదు చేసుకోవడం ద్వారా వివిధ ప్రభుత్వ యువజన కార్యక్రమాలు, స్వచంద సేవా అవకాశాలు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమంల్లో పాల్గనే అవకాశం లభిస్తుందని తెలిపారు. జిల్లాలో నమోదు లక్ష్యాన్ని చేరుకునేందుకు ప్రతి గ్రామం ,మండలంలో ప్రత్యేక శిభిరాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన అధికారి ఎం.రంజీత్ రెడ్డి, జిల్లా కార్యక్రమా అధికారి జి.కిరణ్ కుమార్, జిల్లా యువజన , క్రీడల అధికారి ధనుంజయ, పాల్గొన్నారు.

## ఎన్‌సిసి విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణీ

**ప్రజాపక్షం/పాపన్నపేట:** మండల కేంద్రమైన పాపన్నపేట ఉన్నత పాఠశాలలో ఎన్సిసి అధికారి శ్రవణ్ కుమార్ చేతుల మీదుగా ఎన్సిసి క్యాడేట్లకు యూనిఫామ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎన్సిసి క్యాడేట్లకు యూనిఫామ్, షూ, టై, బెల్ట్, అప్రాణ్ తదితర వస్తువులు అందజేశారు. యన్‌సిసి రెండవ సంవత్సరం కు చెందిన 47 మంది విద్యార్థులకు వీటిని అంద చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ మహేశ్వర్, వెంకటేశం, అంజాగౌడ్, రవికాంత్, నరసింహులు, రమేష్,సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## 11న బహుజన సమాజ్ పార్టీ నాయకుడి సంతాప సభ

**ప్రజాపక్షం/హత్నూర :** ఈ నెల 11న బహుజన సమాజ్‌పార్టీ నాయకుడు స్వర్గీయ సాతెల్లి శాంతయ్య సంతాప సభ నిర్వహించనున్నట్లుగా బహుజన సమాజ్ పార్టీ నాయకులు తెలిపారు. నర్సాపూర్ మండలం నాగులపల్లి గ్రామానికి చెందిన బహుజన సమాజ్ పార్టీ సీనియర్ నాయకులు స్వర్గీయ సాతెల్లి శాంతయ్య సంతాప సభ నెల 11న శనివారం ఉదయం 11 గంటలకు నర్సాపూర్ పట్టణంలోని బహుజన సమాజ్ పార్టీ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు బహుజన సమాజ్ పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి నర్సాపూర్ నియోజవకర్గ పరిధిలోని బహుజన సమాజ్‌పార్టీ నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు, పెద్ద సంఖ్యలో తరలి రావాలని కోరారు. అదేవిధంగా మెదక్ జిల్లా వ్యాప్తంగా ఉన్న కుల సంఘాలు, యువజన సంఘాలు, ప్రజా ప్రతినిధులు ,బిసి, మైనార్టీ నాయకులు తరలి వచ్చి సంతాప సభలో పాల్గొనాలని వారు కోరారు.

# అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టండి

మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి




**ప్రజాపక్షం/రామాయంపేట:** రామాయంపేట పట్టణంలోకి వచ్చే ఆద్యా హోటల్ వద్ద అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుదవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ పట్టణంలోకి వచ్చే వాహనాల రాకపోకలతో ప్రజలు రోడ్డు ప్రమాదాల బారిన పడి ఎంతోమంది మృత్యువాతకు గురయ్యారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం పరిదిలోకి వచ్చే జాతీయ రహదారిపై అనేక ప్రమాదాలు జరుగుతున్న ఇక్కడ ప్రమాదాల నివారణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యాయని ఆరోపించారు. దీంతో పాటు దామరచెర్వు బైపాస్ వద్ద కూడా నిత్యం ప్రమాదాలు జరుగుతున్నందున రెండు ప్రాంతాల్లో అండర్‌పాస్ బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రజల ప్రాణాలు పోతున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని ఆరోపిస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకొని వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం స్పందించకుంటే ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని అవసరం అనుకుంటే రహదారిపై దర్నా చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ప్రాథమిక సహకార సంఘం చైర్మెన్ బాదె చంద్రం, కౌన్సిలర్లు చౌదరి చరిత, కొక్కు ప్రవీణ్, బిఆర్ఎస్ నాయకులు చౌదరి సుప్రబాత్ రావు, మద్దెల రమేష్, హస్నోద్దీన్, హైమద్, ఉమా మహేశ్వర్, సుదాకర్‌రెడ్డి, నవీన్‌కుమార్, విద్యాకర్‌రాజు, బసన్నపల్లె రాజుయాదవ్, పొల్కం నాగార్జున, అల్లాడి వెంకటి, వినయ్‌సాగర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహిపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు

పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ

సిఎంఆర్ టీం సభ్యులు



**ప్రజాపక్షం/మనోహరాబాద్:** తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు,మనోహరాబాద్ గ్రామ తాజా మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిట్కుల మహిపాల్ రెడ్డి జన్మదిన సందర్భంగా సీఎంఆర్ టీం సభ్యులంతా కలిసి బుధవారం మండల కేంద్రమైన మనోహరాబాద్ లోని ముత్యాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మహిపాల్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల మైనారిటీ అధ్యక్షులు,సొసైటీ డైరెక్టర్ జావిద్ పాషా ఆధ్వర్యంలో సిఎంఆర్ టీం సభ్యులు, యువకులు లాంగ్ లీవ్ మహిపాల్ రెడ్డి అంటూ నినాదాలు చేస్తూ కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలు, పండ్లు అలాగే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిట్కుల మహిపాల్ రెడ్డి నిండు నూరేళ్లు అష్ట ఐశ్వర్య ఆరోగ్యాలతో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకట్ రెడ్డి, డిసిసి కార్యదర్శి, పిఎసిఎస్ డైరెక్టర్ ఎండి జావిద్ పాషా, శ్రీనివాస్ రెడ్డి, నితిన్ రెడ్డి, శంకర్, సంతోష్, కుమార్, శ్రీనివాస్, సన్నీ, కిట్టు పాఠశాల ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి రూప గౌడ్, గ్రామపంచాయతీ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అగర్వాల్ ఫౌండ్రీస్ విస్తరణ నిలిపివేయాలి

జిల్లా కలెక్టర్ ను వేడుకున్న గ్రామస్తులు



**ప్రజాపక్షం/మెదక్ :** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం రంగాయపల్లి, చెట్ల గౌరారం గ్రామాల పరిధిలోని ఎం ఎస్ అగర్వాల్ ఫౌండ్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ విస్తరణను తక్షణమే నిలిపివేసి, కంపెనీని ప్రాంతం నుంచి తొలగించి ప్రాణాలు కాపాడాలని కోరుతూ గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జీ ఒంటేరు ప్రతాప్ రెడ్డి, మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు జిల్ల కలెక్టర్ ప్రతిమా సింగ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంపెనీ వల్లగాని, నీటి కాలుష్యం పెరిగి ప్రజల ఆరోగ్యం, భూగర్భ జలాలు, వ్యవసాయం తీవ్రంగా దెబ్బతింటున్నాయని వారు తెలిపారు. రాత్రి వేళలో శబ్ద కాలుష్యంతో గ్రామాల ప్రజలు భయంగా కాలం వెల్లదీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కంపేనీ పరిశ్రమల ప్రాంతాలకు వెళ్లిన ప్రజలకు, ప్రజా ప్రతినిధులపై తప్పుడు పోలీస్ కేసులు బనాయిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాభిప్రాయ సేకరణ ప్రజాస్వామ్య విరుద్ధంగా జరిగిందని ఆరోపిస్తూ, ప్రజల అభిప్రాయాన్ని గౌరవించి విస్తరణకు అనుమతులు ఇవ్వద్దని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే గ్రామస్తులతో కలిసి బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో చెట్ల గౌరారం, రంగాయపల్లి గ్రామ ప్రజలు మనోరబాద్ మండల పార్టీ అధ్యక్షుడు శేఖర్ గౌడ్ మరియు సర్పంచులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం– రైతుల పాలిట శాపం



**ప్రజాపక్షం/మనోహరాబాద్:** విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం, రైతుల పాలిట శాపంగా మారిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మనోహరాబాద్ మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ కళ్ళకల్ సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న వ్యవసాయ పంట పొలాలకు విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల సుమారు ఐదు రోజులుగా విద్యుత్ సమస్యలు ఎదుర్కొంటున్నామని రైతులు, గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అధికారులను ఎన్నిసార్లు సంప్రదించినా స్పందించకపోవడంతో బుధవారం ఉదయం రైతులంతా కలిసి సబ్ స్టేషన్ వద్ద ఆందోళన చేపట్టారు. విద్యుత్ అధికారులు రైతుల కన్నా పరిశ్రమలే మిన్న అన్నట్టుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. పరిశ్రమలకు విద్యుత్ సమస్య వస్తే తక్షణ పరిష్కారం చూపిస్తున్న విద్యుత్ అధికారులు, రైతులకు విద్యుత్ సమస్యలు వస్తే ఎందుకు పట్టించుకోవడంలేదని అధికారులను ప్రశ్నించారు. తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని రైతులంతా కలిసి ఏడికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏడి మాట్లాడుతూ, రెండు రోజుల్లో వ్యవసాయ పొలాలకు సంబంధించిన విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తామని రైతులకు హామీ ఇచ్చారు.

## నియోజకవర్గ ఎస్‌టి సెల్ అధ్యక్షుడి పదవి ఇవ్వాలని వినతి

**ప్రజాపక్షం/శివ్వంపేట :** నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా తనకు అవకాశం కల్పించాలని శివ్వంపేట మండలం బిక్యతండా పంచాయతీకి చెందిన తిరుపతిరాథోడ్ పలువురు కాంగ్రెస్ ముఖ్య నాయకులకు విన్నవించారు. తాను గ్రామ ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా చేశానని, ప్రస్తుతం మండల ఎస్టీసెల్ అధ్యక్షుడిగా కొనసాగుతున్నానని, తనకు నియోజకవర్గ కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా అవకాశం ఇస్తే తనవంతు కృషి చేస్తానని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంధాలయ ఛైర్‌పర్సన్ సుహాసినిరెడ్డిలను కోరారు.

## పట్టా భూములు ఉన్నా నక్ష తొవ్వలు ఎక్కడ.?

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** మెదక్ జిల్లా నిజాంపేట మండలంలోని పలు గ్రామాల్లో పట్టా భూములు ఉన్నప్పటికీ, నక్ష తొవ్వలు (రెవెన్యూ దారులు) కనుమరుగవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తమ పొలాలకు వెళ్లేందుకు ఇతరుల భూముల గట్లపై ఆధారపడాల్సి వస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఉన్న నక్ష దారులు ప్రస్తుతం రికార్డులకే పరిమితమయ్యాయని, వాటిని పునరుద్ధరించి ప్రతి పట్టా భూమికి దారి కల్పించాలని రైతులు కోరుతున్నారు. అలాగే పాత రెవెన్యూ రికార్డుల ఆధారంగా నక్ష తొవ్వలు, చెరువుల కింద ఉన్న రెవెన్యూ కాలువలను గుర్తించి పునరుద్ధరిస్తే సాగుకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొంటున్నారు. ఈ సమస్యపై రెవెన్యూ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, నక్ష దారులు మరియు కాలువలను పునరుద్ధరించి రైతుల ఇబ్బందులు తొలగించాలని మండల రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## పిఎసిఎస్ చైర్మన్‌కు పితృవియోగం

అంత్యక్రియల్లో పాల్గొన్న

మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి



**ప్రజాపక్షం/పాపన్నపేట :** మండలం పరిధిలోని పాత లింగయిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు, చీకోడ్ పిఎసిఎస్ చైర్మన్ సిద్ధంశెట్టి, దత్తు తండ్రి సిద్ధంశెట్టి సంగయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఈవిషయం తెలుసుకున్న మాజీ డిప్యూటీ స్పీకర్ యం.పద్మా దేవేందర్ రెడ్డి బుధవారం పాత లింగాయిపల్లి గ్రామానికి చేరుకుని సంగయ్య అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దత్తు, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ పెద్దను కోల్పోవడం తీరని లోటని పేర్కొంటూ, ఈ కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని, బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వీరి వెంట పాపన్నపేట మండల పార్టీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కొత్తపల్లి జగన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, పోలీస్ వెంకట్రాంరెడ్డి, మాజీ జెడ్పీటీసీ ఆర్కేల్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ దుర్గయ్య, పాపన్నపేట పిఎసిఎస్ చైర్మన్ మల్లేశం, రామతీర్థం సర్పంచ్ సాయిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు గురుమూర్తి గౌడ్, లింగారెడ్డి, నవీన్ గౌడ్, నాయకులు వెంకటేశం, బాబా గౌడ్,కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఘనంగా కడియం జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/వేలేరు :** స్టేషన్ ఘన్‌పూర్ ఎంఎల్‌ఏ కడియం శ్రీహరి 75 వ జన్మదిన వేడుకలు వేలేరు మండకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రేస్ పార్టీ వేలేరు మండల అధ్యక్షుడు మురావత్ లక్ష్మ ణ్ నాయక్ ఆద్వర్యంలో బాణా సంచాకాల్చి కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా గ్రామసర్పంచ్ బిల్ల యాదగిరి,మాజీసర్పంచ్ విజయపురి మల్లికార్జున్,మురావత్ లక్ష్మ ణ్‌నాయక్, తదితరులు మాట్లాడుతూ ఎంఎల్‌ఏ కడియం శ్రీహరి ఆయురారోగ్యాలతో నిండునూరేల్లు జీవిస్తూ నియోజవర్గాన్ని అన్నివిధాల అభివృద్ధి చేస్తూ అత్యున్నత పదవులను అలంకరించాలని కోరారు.కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ నాయకులు,వివిధగ్రామాల సర్పంచ్‌లు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అథ్లెటిక్‌లో కొండపాక పాఠశాల విద్యార్థి ప్రతిభ



**ప్రజాపక్షం /కొండపాక :** సిద్దిపేట జిల్లా అసోసియేషన్ వారు సిద్దిపేటలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్ ఛాంపియన్షిప్ పోటీల్లో కొండపాక బాలుర ఉన్నత పాఠశా లవిద్యార్థి నూకల మహాదేవ్ ప్రతిభ కనబరచి ప్రశంసా పత్రం అందుకున్నట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సముద్రాల శ్రీనివాస్ తెలిపారు. బుధవారం పాఠశాలలో మహాదేవ్ ను ప్రధానోపాధ్యాయులు సముద్రాల శ్రీనివాస్ ఉపాధ్యాయుల బృందం అభినందించారు. చక్కటి శిక్షణ ఇచ్చిన పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ నర్రా భాస్కర్ రెడ్డి ని అభినందించారు. విద్యార్థి ఇదే విధమైన ప్రతిభ కనబరుస్తూ అత్యున్నత స్థానానికి చేరుకోవాలని ఆశీర్వదించారు.

## వర్గల్‌లో వైఎస్సార్ జయంతి వేడుకలు

**ప్రజాపక్షం / గజ్వేల్‌:** వర్గల్ మండల కేంద్రంలో బుధవారం దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి, వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ మోహన్, మాజీ ఎంపీపీ బాగనోళ్ల మోహన్, రాజీవ్ అభియాన్ సంఘటన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కడపల నర్సింహా రెడ్డి, సర్పంచ్‌లు చెన్నయ్య, గణేష్, వర్గల్ ఉప సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అశోక్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, మండల శాఖ బాధ్యులు సాయి గౌడ్, మాజీ సర్పంచ్లు గోపాల్ రెడ్డి, అయ్యగల్ల లక్ష్మి నారాయణ, మాజీ ఎంపీటీసీలు నీల శ్రీనివాస్, ప్రవీణ్ గౌడ్, ఆత్మ కమిటీ డైరెక్టర్లు మహేందర్ గౌడ్, రహమాన్, షరీఫ్, వార్డు సభ్యులు, నేతలు శ్రీనివాస్ రెడ్డి, తాళ్ళ భాను గౌడ్, నందు, అరవింద్ రెడ్డి, యాదగిరి, కుమార్, మల్లేష్, పరశురాం, శ్రీను, వెంకటేష్, అయ్యగల్ల ఎల్లయ్య, యాదయ్య పాల్గొన్నారు.

## తాగునీటి కిటకిటలు

**ప్రజాపక్షం/రేగోడ్‌:** వర్షాకాలంలో తాగునీటి సమస్య నెలకొంది రెండు రోజులుగా రేగోడ్ మండలానికి మిషన్ భగీరథ నీరు నిలిచిపోయంది రేగోడ్ మండలంలో తాటిపల్లి ఓహెచ్ ఎస్అర్ ట్యాక్ మండలంలోని లింగంపల్లి పోచారం ప్యారారం మర్పల్లి రేగోడ్ చౌదర్పల్లి కొత్వాల్ పల్లి వెంకటాపూరం కొండాపూర్ జగిర్యాల్ గ్రామలకు నీటి సరఫర్ చేస్తున్నారు ఇదే ట్యాంక్ నుంచి సంగారెడ్డి జిల్లా నారాయణ ఖేడ్ ప్రాంతానికి తాగు నీటి సరఫర్ చేస్తున్నారు రెండు రోజుల కింద నారాయణఖేడ్ పంచాగామ రోడ్డ వద్ద మిషన్ భగీరథ నీరు పైప్ పగిలి పోయింది ఫోన్ కేబుల్ పనులు చేపడుతుండగా పైపు పగిలి పోయిందని అన్నారు నారాయణఖేడ్ ప్రాంతానికి తాగు నీటి వెళ్లే పైపుకు కట్వాల్ లేకపోవడం వల్లే ఈ పరిస్థితి నెలకొందని అన్నారు రేగోడ్ మండలంలో రెండు రోజులుసగా నీరు కోసం ప్రజలు ఇబ్బంది పడుతున్నారు వ్యవసాయ బోర్లు నీరు తెస్తున్నామని అన్నారు ఉన్నత అధికారులు స్పందించి నీరు అందేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## 'మాహాలక్ష్మి ' మా ఊరికి మహిళలకు వర్తించదా?

### నందగోకుల్, చల్మెడ గ్రామాల ప్రజల ఆవేదన




**ప్రజాపక్షం/నిజాంపేట్ :** మెదక్ జిల్లా నిజాంపేట మండలంలోని నందగోకుల్, చల్మెడ గ్రామాలకు నాలుగేళ్లుగా ఆర్టీసీ బస్సు రాకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇతర ప్రాంతాలకు వెళ్లాలంటే ముందుగా ద్విచక్ర వాహనాలపై నిజాంపేటకు చేరుకుని అక్కడ నుంచి బస్సులు ఎక్కాల్సిన పరిస్థితి నెలకొంది. బస్సు సౌకర్యం కల్పించాలని పలుమార్లు అధికారులను కోరినా ఫలితం లేకపోయిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 'మహాలక్ష్మి ' పథకం మా గ్రామాలకు వర్తించదా? మా ఊరికి బస్సులు రావా? అని ప్రశ్నిస్తున్నారు. ప్రత్యేక గ్రామంగా గుర్తింపు పొందిన నందగోకుల్‌లో హెల్మెట్ వినియోగం, మద్యపాన నిషేధం వంటి అంశాల్లో ఆదర్శంగా నిలిచినా, కనీస బస్సు సౌకర్యం లేకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని గ్రామస్తులు మండిపడుతున్నారు. ప్రజాప్రతినిధులు, ప్రభుత్వం వెంటనే బస్సు సర్వీసులు పునరుద్ధరించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## భారతీయతే జాతీయ సమైక్యతకు మూలాధారం



**ప్రజాపక్షం/కొండపాకః** భారతీయతే జాతీయ సమైక్యతకు మూలాధారమని ఎబివిపి కేంద్ర కార్యసమితి సభ్యుడు మడూరి సందీప్ రావు పేర్కొన్నారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ సిద్దిపేట శాఖ ఆధ్వర్యంలో వెలికట్ట శివారులోని శ్రీ కృప ఫార్మసి కళాశాలలో జాతీయత దేశ పునర్నిర్మాణంలో యువత పాత్ర అనే అంశంపై సెమినార్ ని ర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎబివిపి కేంద్ర కార్యసమితి సభ్యుడు మడూరి సందీప్ రావు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేటి విద్యార్థి రేపటి పౌరుడు కాదు, నేటి విద్యార్థి నేటి పౌరుడని, వ్యక్తి నిర్మాణం ద్వారానే దేశ పునర్నిర్మాణం సాధ్యం అనే భావనతో విద్యార్థి పరిషత్ తన 78 ఏళ్ల ప్రస్థానం పూర్తి చేసిందన్నారు. జాతీయత అనేది కేవలం భావోద్వేగం కాదని, భారతదేశ చరిత్ర, సంస్కృతి, సంప్రదాయం, రాజ్యాంగం, సమాజం పట్ల బాధ్యతతో కూడిన జీవన దృక్పథమని పేర్కొన్నారు. భారతీయ విలువలు, సాంస్కృతిక వారసత్వం, సామాజిక సమరసత, జాతీయ ఐక్యత సేవా దృక్పథాన్ని అలవరచుకున్నప్పుడే యువత నిజమైన జాతీయ శక్తిగా ఎదుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థి సమాజం వ్యక్తిగత విజయాలకే పరిమితం కాకుండా, సమాజ హితం జాతీయ ప్రయోజనాలను ప్రథమ కర్తవ్యంగా స్వీకరించాలని ఆయన పిలుపునిచ్చారు. దేశ భక్తి, సేవ, సంస్కారం, సంఘటిత విద్యార్థి శక్తి ద్వారా సమర్థవంతమైన, స్వావలంబన భారత నిర్మాణమే ఎబివిపి ధ్యేయమని పేర్కొంటూ విద్యార్థి శక్తి జాతీయ శక్తి అనే సిద్ధాంతాన్ని సాకారం చేయడానికి ప్రతి విద్యార్థి ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చా రు. ఈ కార్యక్రమంలో ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జిల్లెల ఫణిందర్, సిద్దిపేట నగర కార్యదర్శి తరుణ్, నగర ఎస్ ఎఫ్ ఎస్ కన్వీనర్ శ్రీకాంత్, సోషల్ మీడియా కన్వీనర్ తరుణ్, నరేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామీణాభివృద్ధిలో ఎంపిడిఓల పాత్ర కీలకం

### ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం

### కలెక్టర్ ప్రతీక్ జైన్



**ప్రజాపక్షం / సంగారెడ్డి :** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో ఎంపీడీఓల పాత్ర అత్యంత కీలకమని ప్రతి పనిని నిర్దేశిత గడువులోగా పూర్తి చేసిప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో ఎంపిడిఓలు, తహసీల్దార్లు, ఎపిఎంలు, ఎంపిఒలు డీపీఎంలు పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టరేట్ నుండి వీసీ ద్వారా వివో భవనాలు గ్రామ పంచాయతీ భవనాలు ,అంగన్ వాడీ భవనాల నిర్మాణాలు, పాఠశాల మరుగుదొడ్లు, కమ్యూనిటీ సోక్ పిట్స్, వ్యక్తిగత గృహ మరుగుదొడ్లు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, రెయిన్ వాటర్, హార్వెస్టింగ్ తదితర వాటిపై సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేదల సొంతింటి కలను నెరవేర్చే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేసి నిర్ణీత లక్ష్యాలను సాధించాలని అధికారులకు సూచించారు. వ్యక్తిగత గృహ మరుగు దొడ్ల నిర్మాణంలో ఏలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండాఎస్టిమేషన్ జనరేట్ చేయాలన్నారు. అలాగే ఏఓ భవనాలు, గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్ వాడీ కేంద్రాల నిర్మాణాలను వేగవంతం చేసి నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. మండల స్థాయి అధికారులందరితో ఎంపిడిఓలు క్రమం తప్పకుండా సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ,, అన్ని అభివృద్ధి కార్యక్రమాలు పురోగతిని పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో అడిషనల్ కలెక్టర్ పాండు ,డీఆర్‌డీఓ జ్యోతి సీఈఓ జానకి రెడ్డి, డిపీఓ మల్లారెడ్డి అడిషనల ప్రాజెక్ట్ డైరెక్టర్ బాలరాజ్ ,రెవెన్యూ డివిజనల్ అధికారులు ఎంపిడీఓలు, తహసీల్దార్లు, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు సంబందిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 15 లోపు ఓటు హక్కు వివరాలను నమోదు చేసుకోవాలి

### తహశీల్దార్ శ్రీకాంత్



**ప్రజాపక్షం/బెజ్జంకిః** ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు తమ వివరాలను ఈ నెల 15వ తేదీ లోపు నమోదు చేసుకోవాలని తహశీల్దార్ శ్రీకాంత్ సూచించారు.కేంద్ర ఎన్నికల సంఘం ప్రత్యేకంగా చేపట్టిన (ఎస్ఐఆర్ ) ఓటరు సవరణ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల పరిధిలోని గూడెం గ్రామంలో గ్రామస్తులకు అవగాహన కల్పించారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు తమ వివరాలను నమోదు చేసి అవసరమైన ఎస్ఐఆర్ ఫారాలను సంబంధిత బీఎల్‌వోలకు అందజేయాలని సూచించారు.గడువులోగా నమోదు చేయకపోతే ఓటు హక్కును కోల్పోయే అవకాశం ఉందని తెలిపారు.ఒక వ్యక్తికి ఒకే చోట ఓటు ఉండేలా చేయడమే కేంద్ర ఎన్నికల లక్ష్యమని వివరించారు.అనంతరం గూడెం గ్రామ పంచాయితీని మొదటి సారిగా సందర్శించిన తహశీల్దార్‌ను సర్పంచ్ గూడెల్లి శ్రీకాంత్ శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో జీపివో నరేష్,గ్రామ కార్యదర్శి యాదగిరి,బీఎల్‌వో సరోజన,సీఏ సుష్మ,గ్రామ పంచాయితీ పాలకవర్గ సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

### సిఎస్‌సి జిల్లా మేనేజర్ రాజు

**ప్రజాపక్షం/రేగోడ్‌ః** రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సిఎస్‌సి జిల్లా మేనేజర్ రాజు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లాలో 70 శాతం ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తయిందని మరో30 శాతం చేయాల్సి ఉందని అన్నారు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు ఫర్టిలైజరు ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఉంటేనే రైతులు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని సిఎస్సి సెంటర్‌లో రైతుల ఆధార్ మొబైల్ ఓటిపి ద్వారా రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని అన్నారు

## యంగ్ ఇండియా స్కూల్‌ను తరలించవద్దు



**ప్రజాపక్షం/కొండపాక :** కొండపాకకు మంజూరైన యంగ్ ఇండియా స్కూల్ ను కొండపాకలోనే ఏర్పాటుచేయాలని కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం జిల్లాకలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందచేశారు. కలెక్టర్ సానుకులంగా స్పందిచినట్టు పార్టీ అధ్యక్షుడు కనకరాములు తెలిపాడు. ఏఎంసి వైస్ చైర్మన్ బట్ట. పర్శరాములు, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు లింగరావు, వివిధ గ్రామాల సర్పంచులు శశిధర్ రెడ్డి, గంగాధర్, కోయ్యడ వెంకటేశం, పిఏసీఎస్ డైరెక్టర్ సురేందర్ ఉప సర్పంచ్ నవీన్, వార్డ్ మెంబెర్ వెంకటేశం, నరేష్ తదితరులున్నారు.

## ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి మోసం

**ప్రజాపక్షం/శివ్వంపేట :** ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి మోసానికి గురికాగా బాధితుడు శివ్వంపేట పోలీసులను ఆశ్రయించిన ఘటన చోటుచేసుకుంది. ఎస్ఐ మధుకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం భీమ్లతండా పంచాయతీలోని శంకర్‌తండాకు చెందిన మాలోత్ సతీష్ గత మార్చి 2025లో తన 10వ తరగతి మిత్రుడైన చౌహాన్ సునీల్ హైదరాబాద్‌లోని ఏజీ ఆఫీసులో కొన్ని డబ్బులు కడితే ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించాడు. దీంతో ఖాళీగా ఉండకుండా ఉద్యోగం వస్తుంది కదా అనే ఆశతో తన వద్ద నుంచి రూ. 2లక్షల86వేల నగదు, రూ. లక్షా59వేలు ఆన్‌లైన్ ద్వారా తీసుకోగా నా బీటెక్ మిత్రుడైన మంగాపూర్ గ్రామానికి చెందిన కుమ్మరి నవీన్ దగ్గర నుంచి రూ. 3లక్షల నగదు, రూ. లక్షా35వేలు ఆన్‌లైన్ ద్వారా మొత్తం మా ఇద్దరి వద్ద నుంచి రూ. 8లక్షల80వేలు తీసుకున్నాడు. ఉద్యోగాలు అడిగితే దాటవేస్తూ తప్పించుకు తిరుగుతున్నాడని తెలిపారు. అనుమానం వచ్చి లక్డీకపూర్ ఏజీ ఆఫీసుకు వెళ్లి ఆరా తీయగా చౌహాన్ సునీల్ పేరుతో ఎవరు లేరని చెప్పారని తెలిపారు. తాము మోసపోయామని భావించి బాధితుడు మాలోత్ సతీష్ ఫిర్దా మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ మధుకర్‌రెడ్డి తెలిపారు.

## కన్నతల్లిని హత్య చేసిన కుమారుడికి జీవిత ఖైదు

**ప్రజాపక్షం/టేక్మాల్‌ః** టేక్మాల్ మండలం ఎల్లుగొండ గ్రామానికి చెందిన సుదర్శన్ తన తల్లి సత్యమ్మను హత్య చేసిన కేసులో మెదక్ జిల్లా ప్రధాన న్యాయస్థానం జీవిత ఖైదుతో పాటు రూ.5,000 జరిమానా విధించినట్లు బుధవారం జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు. మద్యానికి బానిసైన సుదర్శన్ 08112025 అర్ధరాత్రి మద్యం మత్తులో డబ్బుల విషయంలో తల్లితో గొడవపడి కర్రతో తలపై బలంగా కొట్టడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు టేరకు పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐ కృష్ణ కేసు నమోదు చేశారు. అల్లాదుర్గ్ సీఐ రేణుక శాస్త్రీయ, సాంకేతిక ఆధారాలు, సాక్ష్యాలను సేకరించి చార్జిషీట్ దాఖలు చేశారు. కేసును విచారించిన మెదక్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీలిమ నిందితుడిని దోషిగా నిర్ధారించి జీవిత ఖైదు విధించారు. ఈ కేసులో సమర్థవంతంగా వాదనలు వినిపించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకటేష్‌తో పాటు దర్యాప్తు అధికారి, కోర్టు లైజన్ అధికారులు, పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలకు పెంచాలి

### ఎఐటియుసి జిల్లా ప్రెసిడెంట్ ఎం.ఎ. రెహమాన్



**ప్రజాపక్షం / సంగారెడ్డి :** ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేసే సెక్యూరిటీ పేషెంట్ కేర్, శానిటేషన్ వర్కర్స్‌కు రూ.26,000లు ఇవ్వాలని ఆసుపత్రి సూపరింటెండెట్ మురళీకృష్ణకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎఐటియుసి జిల్లా ప్రెసిడెంట్ రెహమాన్ మాట్లాడుతూ జిఓ నెంబర్ 60 ప్రకారం కార్మికులకు ఇఎస్ఐ, పిఎఫ్ మినహాయించగా రూ. 13,500 రావాల్సి ఉన్నది. కానీ కాంట్రాక్టర్లు మాత్రం కార్మికులకు కేవలం రూ.11 వేలు వేతనం చెల్లించి వారితో వెట్టిచాకిరి చేయించుకుంటున్నారన్నారు. కార్మికుల వేతనాల్లో గండి కొడుతున్న కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ఎఐటియుసి డిమాండ్ చేస్తున్నామన్నారు. సంవత్సరానికి కార్మికులకు 23 సెలవులు ఇవ్వాలని ఒక నెల జీతం బోనస్ గా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే మహిళా కార్మికులకు మెటర్నిటీ సెలవులు ఇవ్వాలని ఆయన తెలిపారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అంతకు ముందు డిమాండ్లతో కూడిన వినతి పత్రాని హాస్పిటల్ సూపరిండెంట్ మురళి కృష్ణ కు అందజేశారు. జులై 9వ తేదీన కోఠి కమిషనర్ కార్యాలయం ముందు ధర్నాలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోరింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ జాన్ సుదాకర్ తదితరులు పాల్గొన్నారు.

**సదాశివపేట కాంట్రాక్ట్ శానిటేషన్.. కార్మికుల ఆధ్వర్యంలో**

ప్రభుత్వ ఆసుపత్రిలో కాంట్రాక్ట్ శానిటేషన్ కార్మికులకు నెలకు కనీసం వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని ఆసుపత్రి సుపరెండెంటెండ్‌కు సదాశివపేట కాంట్రాక్ట్ శానిటేషన్ కార్మికుల ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. వీరు ఈ వినతి పత్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో కాంట్రాక్ట్ కార్మికులు సానిటేషన్ కార్మికులు అలాగే పెషెంట్ సేవా కార్మికులు ఎన్నో ఏళ్లుగా వెట్టి చాకరి చేస్తున్న వారికి ప్రభుత్వం కేవలం రూ. 11వేలు మాత్రమే చెల్లిస్తున్నారని ఈ చాలీ చాలని జీతంతో కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని వినతి ప్రతంలో విన్నవించుకున్నారు. ప్రభుత్వాలకు సుప్రీం కోర్టు డైరెక్షన్ ప్రకారంగా కనీస వేతనం రూ 26,000 ఇవ్వాలని జిఓ ఉన్నప్పటికి ఎక్కడ కూడా అమలుకు నోచుకోవడం లేదని వినతిలో పేర్కొన్నారు. జీఓ ప్రకారం కార్మికులకు వెంటనే రూ. 26వేలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏఐటియుసీ నాయకులు షఫీ అహ్మద్ డిమాండ్ చేశారు. మన హామీల అమలు నేడు జరగబోయే మహాధర్నా కార్యక్రమాన్ని కార్మికులందరూ అదిక సంఖ్యలో పాల్గొని మహాధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎండి మోయిన్ ,అనిల్, సుజిత్‌రెడ్డి, వెంకట్ రేణుక ,మీనా ,రాములమ్మ, జనార్ధన్,సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## డిసిసి కార్యాలయంలో వైఎస్ఆర్ జయంతి



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా హనుమకొండ డీసీసీ భవన్‌లో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, వరంగల్ ఎంపీ కడియం కావ్య, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, నేతలతో కలిసి ఆ మహానేత చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా నిధుల విడుదల సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు బి.మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, మల్లు భట్టి విక్రమార్క చిత్రపటాలకు పాలభిషేకాలు చేసి హనుమకొండ డీసీసీ భవన్ వద్ద కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ.. రైతు సంక్షేమం, ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ సేవల విస్తరణ, ఫీజు రీయింబర్స్‌మెంట్ ద్వారా విద్యా ప్రోత్సాహం, సామాజిక న్యాయం వంటి రంగాల్లో డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాలు దేశ చరిత్రలోనే చిరస్థాయిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ ముందుకు సాగుతోందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఇ.వి శ్రీనివాస్ రావు, వరంగల్ మార్కెట్ చైర్మన్ పులి ప్రియాంక, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, డివిజన్ అధ్యక్షులు,మాజీ కార్పొరేటర్లు పలువురు సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తి

### అమీన్ పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శశిధర్‌రెడ్డి

**ప్రజాపక్షం / రాంచంద్రాపురం :** దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 77వ జయంతి సందర్భంగా అమీన్‌పూర్ మున్సిపాలిటీ , బీరంగూడ కమాన్ వద్ద ఉన్న ఆయన విగ్రమానికి అమీన్‌పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వైఎస్సార్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా శశిధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన అరుదైన ప్రజా నాయకుడు డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. అధికారాన్ని ప్రజా సేవకు సాదనంగా మలుచుకుని పేదలు, రైతులు, కార్మికులు, మహిళలు ,విద్యార్థులు ,వృద్దులు,మైనార్టీలు , గిరిజనులు, దళితుఉ ఇలా సమాజంలోని ప్రతి వర్గం సంక్షేమం కోసం అహర్నిశలు, కృషి చేసిన మహోన్నత నాయకుడిగా ఆయన చరిత్రలో నిలిచిపోయారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీరంగూడ దేవాలయ చైర్మన్ సుదాకర్ యాదవ్, మెంబర్ మల్లేష్‌యాదవ్, మహేష్ ,చుక్కరెడ్డి, కృష్ణ యాదవ్, సురేష్ నాయక్ ,మస్తాన్ నాయుడు, గోవిందు ,రమేష్, ప్రశాంత్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ అభిమానులు స్థానక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

# బైరాన్‌పల్లి జెడ్‌పిహెచ్‌ఎస్‌కు దాతల అండ

### ప్రతిభావంతులకు నగదు బహుమతులు

### లైబ్రరీ పుస్తకాలు, క్రీడా యూనిఫామ్‌లు అందజేత



**ప్రజాపక్షం/మద్దూ/ధూళ్మిట్ట:** విద్యార్థుల్లో చదువును ప్రోత్సహించి చదువుపై ఆసక్తి పెంపోందించేందుకు బైరాన్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన దాతలు ఉదారత చాటుకున్నారు.ఈ సంధర్భంగా 10వ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతులను అందజేశారు.545 మార్కులు సాధించిన పి.సంకిత్‌కు రూ.10 వేలు, 520 మార్కులతో ద్వితియ స్థానం పొందిన లాస్యకు రూ. 7 వేలు,493 మార్కులతో తృతీయ స్థానం సాధించిన కర్ర నిహకు రూ.5 వేల నగదును అందజేశారు.దాతల్లో వంటేరు రిత్విక్ రెడ్డి అయన తండ్రి సిద్దారెడ్డి రూ.10 వేలు,చల్లా లక్ష్మారెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు శ్రీనివాస్ రెడ్డి రూ.10 వేలు,ఇమ్మడి జగ్గారెడ్డి రూ.3 వేలు,రామిన వెంకటయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారుడు ఎల్లయ్య రూ.5 వేలు,రామిన చంద్రయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారుడు వీరేశం రూ.25 వందలు విరాళంగా అందజేశారు.అదనంగా పాఠశాల విద్యార్థులకు క్రీడా యూనిఫామ్‌లను పంపిణీ చేశారు.ఇందుకు 200405 పూర్వ విద్యార్థులు రూ.10 వేలు,మంచి పుస్తకం స్వచ్ఛంద సంస్థ పాఠశాల గ్రంథాలయానికి రూ.10 వేల విలువైన పుస్తకాలను అందజేశారు.ఈ సంధర్భంగా సంస్థ ప్రతినిధులకు పాఠశాల యా జమాన్యం కృతజ్ఞతలు తెలిపింది.ఈ కార్యక్రమంలో ధూ ళ్మిట్ట మండల ఎంఈవో ఎం.మీనాంజనేయులు,బైరాన్‌పల్లి సర్పంచ్ బర్మా రాజమల్లయ్య, గ్రామ పాలకవర్గ సభ్యులు, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ కార్యదర్శి, గ్రా మ పెద్దలు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నా రు.

## బాలికలపై అత్యాచారాలు చేసిన వ్యక్తులను తక్షణమే ఉరితీయాలి

### అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రకాష్



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** రాజస్థాన్ లో 13 ఏళ్ల బాలిక పైన 30 మంది అత్యాచారం చేసిన దుండగులను తక్షణమే ఉరితీయాలని అంబేద్కర్ సంఘం రాష్ట్ర కమిటీ పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ తెలిపారు.భారతదేశవ్యాప్తంగా ఏదో ఒక రాష్ట్రం లో వివిధ ప్రాంతాలలో మహిళలపై, బాలికల పైన హత్యలు,హత్యాచారాలు, మర్డర్లు చేయడం జరుగుతుందన్నారు. వాస్తవంగా ఈ ఘటన దేశవ్యాప్తంగా చిన్నారుల భద్రతపై మరోసారి తీవ్ర చర్చకు దారి తీసిందన్నారు. అమ్మాయిపై అత్యాచారంలో పాల్గొన్న, సహకరించిన హోటల్ యజమానుల పైనా, అదేవిధముగా 30 మంది అత్యాచార చేసిన వారిని తక్షణమే ఉరి తీయాలని డిమాండ్ చేస్తున్నామని, ఈ ఘటన మరువకముందే శనివారం రోజున పశ్చిమబెంగాల్లో జరిగిన 12 సంవత్సరాల అమ్మాయి పైన నలుగురు పలుమార్లు అత్యాచారం చేసి చంపి నీటి కుంటలో పడేయడం జరిగిందని,అఘాయిత్యాలు అత్యాచారాలు చేస్తున్న వారి పైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కఠినమైన శిక్షలు వేస్తే తప్ప ఇలాంటివి జరగకుండా భయపడే విధంగా శిక్షలు ఉండాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

# రైతు సంక్షేమానికి... కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

### మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ మోహన్

### మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి

**ప్రజాపక్షం / గజ్వేల్:** రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్లు వంటిమామిడి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ మోహన్, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, ఏడీఏ అనిల్ కుమార్ స్పష్టం చేశారు. మిషన్ పర్ కాటన్ ప్రొడక్టివిటీ ప్రోగ్రాంలో భాగంగా బుధవారం తునికిఖల్సాలో వంద శాతం సబ్సిడీపై పత్తి విత్తనాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ప్రతి రైతుకు రూ.2 లక్షల పంట రుణమాఫీ చేయగా, ప్రతి ఎకరాకు రైతు భరోసా కింద రూ 12వేలు అందజేస్తున్నట్లు స్పష్టం చేశారు. అంతేగాకుండా పండించిన ప్రతి పంటను గిట్టుబాటు ధర కల్పిస్తూ ప్రభుత్వ కొనుగోలు చేస్తుండగా, సన్నధాన్యానికి రూ 500 బోనస్ అందిస్తున్న ఘనత దక్కించుకున్నట్లు తెలిపారు. కాగా అనుకూలమైన పంట పొలాల్లో దగ్గరి అంతరం ద్వారా పత్తి పంట సాగు చేసి అధిక ప్రయోజనం పొందాలని సూచించారు. సిపిఎస్ పథకం క్రింద వర్గల్ మండలానికి 250 ఎకరాలకు 1000 పత్తి విత్తన ప్యాకెట్లు రాగా, రైతులకు అందజేస్తామని చెప్పారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. పత్తి పంట సాగులో సమతుల్య ఎరువుల నిర్వహణ, కలుపు యజమాన్య పద్ధతులు తదితర అంశాలపై అవగాహన కలిగి ఉండాలని వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు గణేష్, చెన్నయ్య, మాజీ ఎంపీపీలు నిమ్మ రంగారెడ్డి, మోహన్, రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ జిల్లా అధ్యక్షులు కడపల నర్సింహా రెడ్డి, ఆత్మ కమిటీ సభ్యులు రంగ మహేందర్ గౌడ్, లింగ పద్మ, షరీఫ్, రెహమాన్, ఏఈఓలు సునీత, అనిత, భారతి, వినీత, మౌనిక, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అశోక్, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, మండల శాఖ బాధ్యులు సాయి గౌడ్, కాంగ్రెస్ నాయకులు నీల శ్రీనివాస్, గోవర్ధన్ రెడ్డి, బాబా బాయ్ తదితరులు పాల్గొన్నారు.

## ధరణి అవకతవకలపై చర్యలు

### కుకునూరుపల్లి ఎంఆర్ఓ సస్పెన్షన్



**ప్రజాపక్షం/కొండపాక :** ధరణి పోర్టల్‌లో చోటుచేసుకున్న అవకతవకలు, ప్రభుత్వ భూముల వ్యవహారంలో వచ్చిన ఆరోపణల నేపథ్యంలో కుకునూరుపల్లి మండల తహసీల్దార్ సుజాత పై ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసినట్లు సమాచారం. భూ రికార్డుల్లో అక్రమ మార్పులు, ప్రభుత్వ భూములను ప్రైవేటు వ్యక్తుల పేర్లకు బదిలీ చేశారనే ఫిర్యాదులపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టినట్లు తెలుస్తోంది. విచారణలో ప్రాథమికంగా ఆరోపణలకు బలం చేకూరడం తో ప్రభుత్వం ఎంఆర్ఓను విధుల నుంచి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వు లు జారీ చేసినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ వ్యవహారం పై పూర్తి స్థాయి శాఖాపరమైన విచారణ కొనసాగనుండగా, బాధ్యులపై మరిన్ని చర్యలు తీసుకునే అవకాశం ఉందని సమాచారం. కుకునూరుపల్లి మండలంలో ఈ ఘటన చర్చనీయాంశం గా మా రింది. ధరణి వ్యవస్థలో అక్రమాలకు పాల్పడిన వారిపై ప్ర భుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందని అధికారులు పేర్కొంటున్నా రు. విచారణ పూర్తయ్యాక పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశముంది.

## వైఎస్ఆర్ జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 77వ జయంతి వేడుకలను వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని పోచమ్మ మైదానం సెంటర్‌లో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి ఆయూబ్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, ఎంఎల్‌సి బస్వరాజు సారయ్య, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ముఖ్య అతిథిగా హాజరై వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బస్వరాజు సారయ్య మాట్లాడుతూ. వైఎస్ఆర్ పేదల సంక్షేమానికి అంకితభావంతో పని చేశారని అన్నారు. రైతులకు ఉచిత విద్యుత్, రుణమాఫీ, ఆరోగ్యశ్రీ, పేద విద్యార్థులకు ఫీజు రియాంబర్స్‌మెంట్ వంటి పథకాల ద్వారా కోట్లాది మందికి మేలు చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యుడు నల్లగొండ రమేష్, మాజీ కార్పొరేటర్లు గుండేటి నరేంద్ర కుమార్, బస్వరాజ్ శిరీష శ్రీమన్, తత్తరి లక్ష్మ ణ్, జన్ను అరుణ్, దామెర సర్వేశం, దూపం సంపత్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.